
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 26, జనవరి, 2023 16 పేజీలు


## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి 2లో..

### కబ్జారాయుళ్ల గుండెల్లో

# గుబులు

- భూకబ్జా కేసుల్లో ఇరుక్కుంటున్న కార్పోరేటర్లు
- గ్రేటర్లో అధికంగా అధికార పార్టీ కార్పోరేటర్లే
- వత్తాసు పలుకుతున్న గ్రేటర్ ఎమ్మెల్యేలు
- కొరడా ఝుళిపిస్తున్న కమీషనరేట్ పోలీసులు
- సహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న కమీషనర్
- ఎ.వి రంగనాథ్‌కు బ్రహ్మరథం పడుతున్న నగర ప్రజలు



వరంగల్ క్రైం, ప్రభాతవార్త : గ్రేటర్ వరంగల్ పరిధిలో ఎక్కడ ఖాళీ స్థలం కనబడినా నకిలీ ధస్తావేజులు సృష్టించి భూకబ్జా దారులు రెచ్చిపోతున్నారు. ప్రతీ కబ్జావెనుక అధికారపార్టీ నాయకుల అండదండలతో కబ్జాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో అధికార పక్షం, ప్రతిపక్షం తేడా లేకుండా తాజామాజీ కార్పోరేటర్లపై కబ్జాకేసులు నమోదు కావడంతో నగరంలో రాజకీయ ప్రకంపనలు రేకెత్తుతున్నాయి. అధికారులు, అధికార ప్రజా ప్రతినిధులు సామాన్యులు ఎవరైనా తారాతమ్యం లేకుండా కబ్జాలకు పాల్పడితే కేసులు తప్పవని పోలీసులు నిరూపిస్తున్నారు. 2లో..

### రైతులకి

# కరెంట్ షాక్

- కరెంట్ కోతలతో ఇబ్బందులు
- ఎండుతున్న పంటలు
- అనధికార కోతలతో రైతులకు ఇక్కట్లు
- ప్రభుత్వ లక్ష్యం గాలికి
- నెరవెరని నిరంతర కరెంట్ హామీ



వివరాలు 2లో..

వెంకటాపురం(నూగూరు), పభాతవార్త: ఏజేన్సీలోని ములుగు జిల్లాలోని అన్ని మండలాల్లోని రైతులని కరెంట్ కోతలు షాక్‌కి గురి చేస్తున్నాయి. నిరంతర కరెంట్ రైతులకి ఉచితం ఎటువంటి కోతలు ఉండవు అంటూ ఒక ప్రక్క ప్రభుత్వం గోప్పలు చెప్పుకుంటుంటే క్షేత్రస్థాయిలో దానికి విరుద్ధంగా జరగడంతో పాటు అనధికార కరెంట్ కోతలు రైతులను ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి జిల్లా వ్యాప్తంగా ఇక్కడ ఎక్కువగా రైతాంగం వాణిజ్య పంట అయిన మిరపతోపాటు, మొక్కోజోన్న, రబిలో వరి పంటకు సన్నద్ధం అవుతున్న తరుణంలో ఇలాంటి అనధికార కోతలు రైతాంగాన్ని కలవర పెడుతున్న అంశం.

### మోరాంచపల్లిలో

# విషాధం..!

- గుండెపోటుతో భర్త మృతి
- తట్టుకోలేక ఉరేసుకొని భార్య ఆత్మహత్య

భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త

గుండెపోటుతో భర్త మృతి చెందగా, అదిచూసి తట్టుకోలేని భార్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మోరాంచపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలంలోని మోరాంచపల్లి గ్రామానికి చెందిన చుక్క సారయ్య అనే వ్యక్తి ఇదే గ్రామంలో గౌడ కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడి మొదటి భార్య సమ్మక్క 25ఏండ్ల కిందట అతడిని విడిచిపెట్టి వెళ్లిపోయింది. అప్పటికే వారిద్దరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు చనిపోగా, రెండో కుమారుడు, కుమార్తెకు వివాహలు అయ్యాయి. 8లో..

### ఓటు హక్కును వినియోగించుకోవడం

# కర్తవ్యంగా భావించాలి



16లో..

జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త: ఓటు హక్కును వినియోగించుకోవడం అన్నది కనీస కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు.

### ఎస్ఎంసీ చైర్మన్ భర్తపై

# హెచ్ఎం బూతుపురాణం..!



2లో..

మల్హార్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త మండలంలోని కొయ్యూరు ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పంతకాని చంద్రకళ భర్త సంపత్‌పై ఇదే పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న లావుడ్యా రమేష్ నాయక్ అనే ప్రధానోపాధ్యాయుడు బండ బూతులు తిట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

# కబ్జారాయుళ్ల గుండెల్లో గుబులు

(మొదటి పేజీ తరువాయి..)

వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్ అధికార ప్రతిపక్షం తేడా లేకుండా భూకబ్జాదారులపై వరుస కేసులు పెట్టి కటకటాలకు పంపడంపై గ్రేటర్ వరంగల్‌లో చర్చనీయాంశంగా మారింది.

**వేముల శ్రీనివాస్ :**



7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ఇటీవల ఓ భూకబ్జాలో హన్మకొండ పోలీసులు అరెస్టు చేసి నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ దాస్యం వినయ్ బాస్కర్ అనుచరుడుగా కొనసాగుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఓ ఇంటిని అక్రమంగా నిర్మిస్తే ఎట్టకేలకు కార్పొరేషన్ అధికారులు కూల్చారని, ఈ మధ్యకాలంలో కాకతీయ కాలనీ ఫేస్2లో డెవలప్‌మెంట్ పేరుతో 200గజాల స్థలాన్ని ఆక్రమంచే క్రమంలో భాదితులు నగర కమీషనర్‌కు పిర్యాదు చేయడంతో విచారణ జరిపి కేసు నమోదు చేసి జైలుకు పంపారు. ఇప్పటి వరకు పోలీసుల విచారణలో ఈ కేసు నమోదు తర్వాత భాదితులు పోలీసులను సంప్రదిస్తున్నట్లు సమాచారం.

**2) జక్కుల రవిందర్:**



నగరంలోని కాజీపేట సోమిడికి చెందిన 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవిందర్‌పై నాలుగు రోజుల క్రితం భకబ్జా సంఘటనలో కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. ఈయన భార్య గతంలో కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో కబ్జాల ఆరోపణలు ప్రస్థుతం ఇతను కాంగ్రెస్ కార్పొరేటర్‌గా గెలిచి కొనసాగిస్తున్నాడని వినిపిస్తున్నాయి. డివిజన్ ప్రాంతంలోని అయిదు కుంటల భూమిని కబ్జాచేయడంలో బాధితులను బెదిరింపులకు గురిచేసి ఆక్రమంచడానకి ప్రయత్నం చేయడంతో భాదితులు పోలీస్ కమీషనర్‌కు పిర్యాదు చేశారు. విచారణ జరిపిన మడికొండ పోలీసులు విచారణ అనంతరం కేసు నమోదు చేసి జైలుకు పంపారు.

**3) వస్కుల బాబు:**

వరంగల్ తూర్పు 18వ డివిజన్ కార్పొరేటర్‌పై కూడా గతంలో భూకబ్జా విషయంలో ఓ కుటుంభంపై దాడి చేయడంతో స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది.



గతంలో ఈయన సోదరి కార్పొరేటర్‌గా ఉన్నప్పుడే కబ్జాల పర్వం కొనసాగించాడని అప్పుడే వార్తల్లో కెక్కాడని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కార్పొరేటర్‌గా గెలిచి ఎమ్మెల్యే కు అనుచరుడిగా పార్టీలో బలంగానే ప్రచారం ఉన్నట్టుగానే డివిజన్ పరిదిలో ఎక్కడ రోడ్లు కబ్జా అయినా కార్పరేటర్‌కు తెలియకుండా జరగదని డివిజన్ ప్రజల్లో వినిపిస్తుంది.

**4) సిద్దం రాజు:**



వరంగల్ తూర్పు 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజుపై ఓ ల్యాండ్ విషయంలో ఏకంగా ఓ ప్రముక న్యాయ వాదిని సయోధ్యకు పిలిపించి దాడిచేసిన ఘటనలో స్థానిక మిల్స్ కాలని పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. అప్పట్లో నగరంలో న్యాయవాదిపై చేయి చేసుకోవడంతో గ్రేటర్లో అధికార పార్టీలో దుమారం లేచింది. ఉద్యమకారుడిగా పేరు సంపాదించుకున్నా కార్పొరేటర్‌గా గెలిచాక అక్రమాలకు కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు ఎదురుకోగా జన్మభూమి జంక్షన్‌ను రౌడీ మూకలకు అడ్డాగా మార్చి చోటా మోటా నాయకులపై బెదిరింపులకు దిగుతున్నాడన్న ప్రచారం జోరుగానే వినిపిస్తుంది.

**5) దామోదర్ యాదవ్:**

వరంగల్ తూర్పు ప్రస్తుత 38వ డివిజన్ కార్పొరేటర్ భర్త గతంలో మాజీ కార్పొరేటర్ దామోదర్ యాదవ్ కబ్జాలకు కేరాఫ్‌గా వమారాడనడంలో సందేహం లేదు. కార్పొరేటర్‌గా ఉన్నప్పుడే కబ్జాలకు పాల్పడ్డాడన్న ఆరోపణలే ఎదురుకోగా ప్రస్థుతం అతని భార్య కార్పొరేటర్ అయినా అతనిదే పెత్తనం కోనసాగుతుంది.



ఈ మద్య బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో కార్పొరేషన్ సిబ్బందిపై చెప్పరాని రాయలేని భూతు పురాణం అందుకోవడంతో కార్పొరేషన్ యూనియన్‌లో దుమారం లేపినా ఎమ్మెల్యే చొరవతో గొడవ సర్దుమనిగిందని అధికారుల్లో అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఓ ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయంలో ఏకంగా కుటుంభ సభ్యులను ఇంటికి పిలిపించి దాడి చేసిన ఘటనలో స్థానిక మిల్స్ కాలని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది.

**6) బొల్లం రాజు:**



వరంగల్ తూర్పు 33వ డివిజన్ గతంలో 23వ డివిజన్ టిడిపి కంటెస్టెడ్ కార్పొరేటర్ బొల్లం రాజు ఎన్నికల అనంతరం తూర్పు ఎమ్మెల్యేకు దగ్గర సంబందాలకు తోడు ఒకే సామాజిక వర్గం కారణంగా పార్టీలోకి తీసుకోవడంతో ఈయన ఆగడాలకు హద్దూఅదుపు లేకుండా పోయిందని స్థానికంగా ప్రచారం జోరుగా ఉంది. ఊరు మీది పంచాయతీలకు తోడు చోటా మోటా కబ్జాలకు పాల్పడడంతో డివిజన్ స్థాయిలో ఆరోపణలు ఉన్నాయి.

ఈ మద్యనే ఉర్సు ప్రాంతానికి చెందిన ఐతే రాజు అనే వ్యక్తికి సంబందించిన భూమిని అతనితో పాటు మరికొందరు అనుచరులతో ఆక్రమంచడంతో స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది.

ఇదే బాటలో గ్రేటర్ వరంగల్‌కు చెందిన స్వతంత్ర, అధికార, ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేల అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని వీరిపై పూర్తిగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వరంగల్ కమీషనర్ ఎ.వి రంగనాథ్‌కు నగర ప్రజలు భూకబ్జాదారుల భాదితులు బ్రహ్మరథం పడుతున్నారు.

# ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదు : కలెక్టర్



*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*

ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటుహక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులను, యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరుగా నమోదు చేశామని అన్నారు. పూసుగూడెం లాంటి మారుమూల ప్రాంతాల్లో సైతం నిర్వహించిన ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరుగా నమోదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్, సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యాన అధికారి మరియన్న, మైనింగ్ అధికారి జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**కొత్తగూడెం లీగల్, జనవరి 25 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం కోర్టుల ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు సెషన్స్ జడ్జి శ్యాంశ్రీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, ఎస్పీ వినీత్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, మణుగూరు డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం నాయక్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు మెందు రాజమల్లు, పోలీస్ అధికారులు, లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

# రైతులకి కరెంట్ షాక్

(మొదటి పేజీ తరువాయి..)

విద్యుద్‌శాఖ అధికారులకు పైఅధికారులు కరెంట్ ఆదాచేయాలని మౌఖింగా ఆదేశాలు జారీ చేయడంతో చేసిదిలేక ఆశాఖ అధికారులు అప్రకటిత కోతలకు తెరలేపారు ప్రతి సబ్‌స్టేషన్ పరిధిలో ఎంత మేర కరెంట్ వినియోగం చేయాలో నిర్దేశించి ఆమేరకు వాడుకునే వెసులుబాటు కల్పించినట్లు సమాచారం. డిమాండ్‌కి తగిన సప్లయ్ అందించడంలో ప్రభుత్వం విఫలం కావడంతో ఇటువంటి దుస్థితి వచ్చింది అనేది జగమెరిగిన సత్యం వేసవికి ముందే ఇటువంటి పరిస్థితులు తలెత్తితే ముందు ముందు డిమాండ్ మరింత పెరుగుతుంది అటుంటి పరిస్థితులను ఎలా ఎదుర్కొంటారు అనే ప్రశ్నఉత్పన్నం అవుతుంది.

**పంట చేతికి వచ్చే సమయం:**

రైతులకు పంట చేతికి వచ్చే సమయం కావడంతో పాటు వేసవి దగ్గర పడడంతో పంటకు ఎక్కువ మోతాదులో తడులు అందిచాల్సి ఉంటుంది ఇటువంటి క్రీయాశీలక సమయంలో కరెంట్ కోతలు ఉండడంతో పాటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకోనడం ఇప్పుడు రైతాంగాన్ని కలవర పెడుతున్న అంశం. ఇప్పటికే మొత్తం పూర్తిస్థాయిలో పెట్టుబడులు పెట్టిన తరుణంతోపాటు పంటచేతికి వచ్చే సమయంలో ఇలాంటి అనధికార కరెంట్ కోతలతో పంటకు సరైన సమయంలో నీరు అందించగలమా లేదా అనే సందిగ్ధం వారిలో నెలకోంది మిర్చికోతల సమయం కావడంతో కోతకు అధిక సంఖ్యలో కూలీలు వస్తున్నారు అని వారికి పగటివేళ కరెంట్‌కోతలతో మంచినీరు కూడా అందించడంలో ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని రైతులు పేర్కోంటున్నారు.

**గ్రిడ్‌లో సమస్య అంటూ సాకులు:**

రైతులకు నిరంతర విద్యుత్ అందిచడంలో విఫలం అవ్వడంతోపాటు పాల్వంచకు చెందిన గ్రిడ్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది అంటూ సాకులు చెప్పడం విశేషం. ప్రభుత్వం డిమాండ్‌కి తగిన కోనుగోళ్ళు చేయకుండా ఉన్నదానితో నెట్టుకువచ్చే ప్రయత్నం చేయడం వలనే ఇటువంటి పరిస్థితికి కారణంగా విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికిప్పుడు కోనుగోళ్ళు చేయలంటే ప్రభుత్వంపై భారం పడడంతోపాటు చెల్లింపులు చేసే స్థితిలో ప్రభుత్వం లేదనేది విద్యుద్‌శాఖ అధికారులనుండి వస్తున్న మాట ఏది ఎమైనా రైతులకి అందించే ఉచిత విద్యుత్ పట్ల అలసత్వంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో దీని ప్రభావం అధికారపార్టీకి వ్యతిరేఖంగా మారడం ఖాయంగా కనిపిస్తుంది. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు ఏకమై రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందేలా కృషిచేసే విధంగా వారు ప్రయత్నాలు చేయలని స్థానిక రైతాంగం కోరుకుంటుంది.

**నిరసన దిశగా రైతాంగం:**

ఇటు ములుగు జిల్లాతోపాటు,ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అనధికార కరెంట్‌కోతలు అమలులో ఉండడంతో రైతులు, రైతుసంఘాల నాయకులు నిసనలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు ఇప్పటికే మండల కేంద్రంలోని ఏడి స్థాయి వ్యక్తికి వినతిపత్రం అందజేయగా, కన్నాయిగూడెం సబ్‌స్టేషన్ వద్ద రైతులు నిరసన చేపట్టారు. రైతులకి అందించే కరెంట్ విషయంలో అలసత్వం వహించినా అనధికార కోతలు విధించిన పెద్దఎత్తున జిల్లావ్యాప్తంగా రైతుదర్న పేరుతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు రైతులు, రైతు సంఘాల నాయకులు తెలిపారు.

## ఎస్ఎంసీ ఛైర్మన్ భర్తపై
# హెచ్ఎం బూతుపురాణం..!

(మొదటి పేజీ తరువాయి..)

గత రెండు సంవత్సరాలుగా కొయ్యూరు ప్రాథమిక పాఠశాల ఛైర్మన్‌గా ఎన్నికై మనఊరు మనబడి పనుల్లో భాగంగా పాఠశాల భవనం మరమ్మతులు, ప్రహరీ, పేయింటింగ్ తదితర అభివృద్ధి పనులను గుత్తేదారుగా ఎస్ఎంసీ ఛైర్మన్ చంద్రకళ భర్త సంపత్ పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కోన్నారు. ఈక్రమంలో పాఠశాల మరమ్మతులు చేస్తున్న సిమెంటు ఇటుకలు, పరుపు బండలు తదితర మెటిరీయల్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్నట్లుగా తెలిపారు. కాగా వాటిని తన ఇంటి వద్దకు తరలిస్తుండగా పాఠశాల హెచ్ఎంకు తాము పాఠశాల అభివృద్ధి పనులు చేయడం ఇష్టం లేక దురుద్దేశ్యంతో ఇష్టం మొచ్చిటన్లు బూతుపురాణం తిట్టినట్లు ఆరోపించారు. ఎస్ఎంసీ ఛైర్మన్‌గా మహిళనైన నాపై కూడా అనేక సార్లు మానసికంగా అసభ్యకరమైన పదజాలతో వేధిస్తున్నట్లు స్కూల్ ఛైర్మన్ పంతకాని చంద్రకళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ బూతు మాటలు తిట్టిన ఉపాధ్యాయునిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎంసీ ఛైర్మన్ దంపతులు విజ్ఞప్తి చేశారు. కాగా ఉపాధ్యాయుని బూతుపురాణంపై కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## బస్తి దవాఖానా ప్రారంబోత్సవం

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 25, ప్రభాతవార్త :**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 60వ డివిజన్ నందు తెలంగాన రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న బస్తి దవాఖానా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలేరు శాసన సభ్యులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి రూ. 45లోల వ్యయంతో సీసీ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రామన్నపేట పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, డీఎం అండ్ హెచ్‌వో డా॥ మాలతి, కార్పొరేటర్ బందే నిరంజన్, డిఈ స్వరూపరాణి, నవ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**పాలకుర్తి, జనవరి25 ప్రభాతవార్త :** కులవృత్తిలో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందిన గిరగాని యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని దర్దేపల్లి గ్రామానికిచెందిన యాదగిరి కుటుంబానికి టాడీ కార్పోరేషన్ ఫ్రీ ద్వారా అందించిన రూ.25వేల చెక్కును గీత కార్పోరేషన్ జిల్లా అధికారి బి.రవీందర్‌తో కలిసి అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరి కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వపరంగా సహాయం అందేలా చూస్తామని తెలిపారు. యాదగిరి కుటుంబానికి పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లల చదువులు పూర్తిస్థాయిలో ప్రభుత్వమే చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడిప్రకాష్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూల వెంకటేశ్వర్లు, నాయకులు గిరగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, ఉప్పలయ్య, సోమనారాయణ, బండిసోమయ్య, దామోదర్, మండలఅధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న, లక్ష్మీనారాయణ, నర్సయ్య, మహేష్, యాకయ్య పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**జఫర్‌గడ్, జనవరి25 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో కల్లుగీత కార్మికసంఘం క్యాలెండర్‌ను జఫర్‌గడ్ ఎస్ఐ మాధవ్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కెజీకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీతకార్మికులందరికి ఉపాధి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని వృత్తిలో ప్రమాదాలుజరగకుండా మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకోసం ఆధునిక పరికరాలు ఇవ్వాలని, అదేవిధంగా 560జీవో ప్రకారం ప్రతీ సొసైటీకి ఐదు ఎకరాల భూమిని వెంటనే కేటాయించాలని డిమాండ్‌చేశారు. బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు తాడి కార్పోరేషన్‌కు ఇవ్వాలని, సేఫ్టీ మోకు ద్విచక్రవాహనాలు తదితర సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. జిల్లాలో గీతకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, మెరుగు నరసింహగౌడ్, నాని



యాదగిరి, తాళ్లపల్లి మల్లయ్య, బుడుగే సురేష్, తాళ్లపల్లి సుభాష్,మేడిపల్లి శ్రీనివాస్, మెరుగు మహేందర్ పాల్గొన్నారు.

# సీఐని సన్మానించిన పార మిలిటరీ సిపాయిలు



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి25 ప్రభాతవార్త :** పారామిలిటరీ వెల్ఫేర్ సొసైటీ జనగామ జిల్లా అధ్యక్షులు దేగల సంపత్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ అల్లె రాఘవేందర్‌ను సొసైటీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రావణ్‌కుమార్, జిల్లాసలహాదారు వేల్పుల కిరణ్ బుధవారం శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ఈసందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా ప్రాణాలు తీసే మంచులో తమ ప్రాణాలు ఫణంగా పెట్టి దేశ సరిహద్దుల్లో పనిచేస్తూ పారామిలిటరీ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి కరోనా సమయంలో స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా శుత్రువులతో పోరాడి వీరమరణం పొందిన సిపాయిల కుటుంబాలకు సొసైటీ ద్వారా తమ వంతు చేయూత అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా తమ కుటుంబంలోని సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వారు పోలీస్‌స్టేషన్‌కు వస్తే సహకరించాలని సీఐని కోరడం జరిగిందని తెలిపారు.

# నిరుపేదలకు సాయం సీఎం సహాయనిధి

**కొడకండ్ల, జనవరి25 ప్రభాతవార్త :** మండలంలోని జీబీతండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు దేవీసింగ్ (మాస్టర్ వర్షిత) ఇటీవల ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేసుకోగా సీఎం సహాయ నిధి నుంచి లబ్ధిదారుడికి రూ.60వేల విలువైె చెక్కును డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థికస్వాలంభనే లక్ష్యంగా పనిచేస్తుందని,మంత్రి దయాకర్‌రావు సహాయంతో ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరిని ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, జీబీతండా సర్పంచ్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, కుందూరు అమరేందర్‌రెడ్డి, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ,



మండల సీనియర్ నాయకులు చెంచు రాజిరెడినడ, దోపతి సోమారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, దూలం సతీష్, గుగులోతు వసర్రాం పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో ఆవిష్కరించిన జెండాలను వెంటనే తొలగించాలి

**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మీడియాలో మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన వజ్రోత్సవాలలో భాగంగా గ్రామ గ్రామాన ప్రతి ఇంటిపైన జాతీయ పతాక ఆవిష్కరణలు ప్రభుత్వం ఏర్పాటు చేయించిందని వాటిని తగు సమయంలో తొలగించకపోవడం వల్ల వాటికి దుమ్ముబట్టి చినిగిపోయి గ్రామాలలో క్రిందపడి అవమానకరంగా ఉన్నాయని తక్షణమే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు జాతీయ పతాకాలను సేకరించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. లేని పక్షంలో జాతీయ పతాక గౌరవానికి భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బిఎస్‌పి కార్యనిర్వాహక ఇంచార్జి కన్వీనర్‌గా కార్తిక్

**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ బిఎస్‌పి కార్యనిర్వాహక ఇంచార్జిగా మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన వైనాల కార్తిక్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదేశాలు ఓ ప్రకటణలో జారి చేశారు. ఈ సందర్భంగా వైనాల కార్తిక్ మాట్లాడుతూ బీసీలకు 70 శాతం అసెంబ్లీ స్థానాలను కేటాయిస్తానని ముందుగా ప్రకటించిన ఏకైక పార్టీ బిఎస్‌పి అన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి గురుతర బాధ్యతను అప్పగించిన ఆర్ఎస్ ప్రవీణ్‌తో పాటు తమ పార్టీ కార్యదర్శి మాదారపు రవికుమార్ సహకరించిన పార్టీ పెద్దలందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిషలు కృషి చేయడంతో పాటు బహుజనులకు అండగా ఉంటానని కార్తిక్ పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు



## మంత్రిని కలిసిన ఆర్యవైశ్యసంఘం నాయకులు



**పాలకుర్తి, జనవరి25 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య కులస్తుల నూతన కమ్యునిటి హాల్ భవన నిర్మాణంకోసం బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆర్యవైశ్య కులస్తులు కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం మంత్రి స్పందించి వెంటనే పదిలక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని సంఘం నాయకులు తెలిపారు. అనంతరం మండలకేంద్రంలో నూతన మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటుకోసం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చారగొండ్ల సదానందం, కార్యదర్శిగా రాపాక విజయ్, కోశాధికారిగా మారం శ్రీనివాస్, పీఆర్‌వోగా చారగొండ్ల శివ, గజ్జి సంతోష్, ఉపాధ్యక్షులుగా చారంగొండ్ల ప్రసాద్, బి.కృష్ణమూర్తి, రవీందర్, బిజ్జాల సోమన్న, సంయుక్త కార్యదర్శిగా రాంబాబు, సలహాదారులుగా సత్యనారాయణ, రంగయ్య, ఇమ్మడి, దామోదర్, జగదీష్, వేణు, వెంకన్న, రవి, శేఖర్, కృష్ణమూర్తిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**పాలకుర్తి, జనవరి25 ప్రభాతవార్త :** ప్రభుత్వం పోలీస్ నియమకాల్లో అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపుమేరకు బుధవారం యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సంతకాలసేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, రన్నింగ్‌లో క్వాలిఫై అయిన వారందరిని మెయిన్స్ పరీక్షకు అనుమతించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డి.రాజేష్‌నాయక్, ఎం.హరీష్, ఎంపీటీసీ ఎండి.జాకీర్, నాయకులు మహేష్, బైరుభార్గవ్, మహేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, బత్తిని అశోక్, గణేష్, యాకూ, సోమాశ్రీకాంత్, గడ్డం బాబు, హరిచందర్, చంద్రబాబు, యాకూబ్, రవి, అనిల్, ప్రభాకర్, శ్రీను, సురేష్, సుధాకర్, యాకయ్య, రాజు పాల్గొన్నారు.

## ఆరోగ్యకేంద్రంలో బెడ్‌షీట్స్ పంపిణీ



**రఘునాథపల్లి, జనవరి25 ప్రభాతవార్త :** జీఎస్‌టీ కోఆర్డినేటర్ లయన్ హరి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా బుధ వారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బెడ్‌షీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కూరెల్లి ఉపేందర్ మాట్లాడుతూ రఘునాథపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలురకాల సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శంకర్‌రెడ్డి, సభ్యులు బచ్చు చిరంజీవులు, బచ్చు శ్రీను, సోమేశ్వర్ పాల్గొన్నారు.

# పరకాల వార్త

## అభివృద్ధి- సంక్షేమమే ఎమ్మెల్యే లక్ష్యం!

### బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బియాబాని

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త



సమస్యల పరిష్కారంలో ముందుండి, సంక్షేమ పథకాలను అర్హులకు అందించడం పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి లక్ష్యమని పరకాల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి.బియాబాని అన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి సమన్యాయం చేస్తూ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నాని తెలిపారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాల వారి కోసం శాదిముబారక్, జామామసీదు ప్రహారిగోడ నిర్మాణానికి, జామా మసీదు చెంతనే షాదీ ఖానా నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేయించి టెండర్ కూడా పిలిచారని తెలిపారు. అంతేకాకుండా తాకుండే 14వ కౌన్సిలర్ వార్డు పరిధిలోని వెలమవాడ, బ్రాహ్మణ, కమ్మరి వీధిలలో సీసీ రోడ్డు వేయించారని తెలిపారు. అలాగే ముస్లింలకు చెందిన పెద్ద ఖబరస్థాన్ ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. చోటా ఆఫుర్ ఖానవాడలో జెండా గద్దె నిర్మాణానికి నిధులు కేటాయించారని తెలిపారు. అలాంటిది ఎమ్మెల్యే అబాసుపాలు చేయడానికి పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## మున్సిపల్ కమీషనరా?

### బిఆర్ఎస్ ఏజెంటా?

### బిజెపి ఫ్లెక్సీల తొలగింపు... ఐదు గంటల ధర్నా

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త



బిజెపి పార్టీ ఏర్పాటు చేసిన ఈటెల రాజేందర్ ఫ్లెక్సీలను తొలగించడంతో బిజెపి నాయకులు బుదవారం పరకాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ఐదు గంటల పాటు ధర్నా చేశారు. ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటల వరకు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం చేస్తూ నినాదాలు చేశారు. ఉదయం నుంచి కమీషనర్ వచ్చేదాకా ఆందోళన కొనసాగించారు. అంతకుముందు ఆందోళనకు దిగిన నాయకులు ఎమ్మెల్యే ధర్మారెడ్డికి భయపడి మున్సిపాలిటీ అధికారులు ఫ్లెక్సీలు తొలగించారని ఆరోపించారు. మున్సిపల్ కమీషనరా? బిఆర్ఎస్ ఏజెంటా అంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి రావడంతో ఫ్లెక్సీలు ఎందుకు తొలగించాలని తాను ప్రభుత్వ ఉద్యోగి అని, నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నాని చెప్పారు. ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, మున్సిపల్ కమీషనర్ ఆర్‌పిజయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, నాయకులు కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, దర్నా, నారాయణ దాసు, నాయకులు మామిళ్లపల్లి సారంగపాని, గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్, కక్కు రాజు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### కమీషనర్ శేషాంజన్‌స్వామి

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని ప్రధాన రహదారులలోని సెంట్రల్ లైటింగ్, కూడళ్ల ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రాంతాలలో ప్రకటన బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని, ప్రజలకు అసౌకర్యాఇన్న కలిగించిన ప్రాంతాలలో ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి బుదవారం ఒక ప్రకటణలో తెలిపారు. పట్టణంలోని వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు, ఫ్లెకీంల్సలు ఏర్పాటుకు తగిన ప్రకటన పన్నును చెల్లించాలన్నారు.

## ప్రయాణికుల దారి కబ్జా

### ప్రవేశ ద్వారం ఏదీ?

పరకాల- ప్రభాతవార్త

పరకాల బస్‌స్టేషన్‌లోకి వెళ్ళాలంటే ఇన్‌గేట్ లేదా ఔట్ గేట్ నుంచే ప్రయాణికులు నడవాల్సిన దుస్థితి. తొలుత ప్రయాణ ప్రాంగణం నిర్మించినిప్పుడు ప్రయాణికులు లోపలికి వెళ్లేందుకు గేటు ఉండేది. కాలక్రమేనా ఆర్టీసి అధికారుల ఉదాశీనత వల్ల ఆ ప్రవేశ ద్వారం కబ్జాకు గురైంది. అసలే అక్కడ దర్గా ఉండడంతో రోడ్డు ఇరుకుగా ఉంటుంది. అయితే చిరు వ్యాపారులు, డబ్బాలు పెట్టుకొని కొందరు తోపుడు బండ్లు పెట్టుకొని మరికొందరు దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారు. కాగా ఆ ప్రవేశ ద్వారం పక్కనే ఆర్టీసి సంస్థ కాంప్లెక్స్ కూడా



నిర్మించి కమర్షియల్ వర్గాల వారికి అద్దెకిచ్చారు. ఆ కాంప్లెక్స్ ముందు కూడా చిరు వ్యాపారులు దుకాణాలు పెట్టుకొని ఆ కాంప్లెక్స్‌లోని షాపులకు వెళ్లలేని దుర్భర పరిస్థితులు కనిపిస్తున్నారని అంటున్నారు. కాగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు బస్‌స్టేషన్‌లోకి రావాలంటే వచ్చే బస్సు పోయే బస్సు మర్గాల గుండా లోపలికి వెళ్ళాల్సిన పరిస్థితి. గతంలో లాగా ప్రయాణ ప్రాంగణ ప్రవేశ ద్వారా పునరుద్ధరించాలని వివిధ ప్రాంతాల ప్రయాణికులు ఆర్టీసి అధికారులను కోరుతున్నారు. ఇన్‌ఔట్ గేట్‌ల నుంచే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, బస్సు స్టేషన్ ప్రాంగణంలోకి వెళ్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులకు ఏదైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు బస్‌స్టేషన్‌లో పార్కింగ్ చేసే వాహనదారులు చెబుతున్నారు. కాగా ఆర్టీసి అధికారులు ప్రయాణ ప్రాంగణంలోకి ప్రయాణికుల కోసం ప్రవేశద్వారాం పునరుద్ధరించాలని కోరుతున్నాను.

## బాలికలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త



క్షణికావేశంలో ఇంటి నుండి వెళ్లిన బాలికను తల్లిదండ్రులకు పరకాల పోలీసులు అప్పగించారు. వివరాల్లోకి వెళితే నడికూడ చౌటుపర్తి గ్రామానికి చెందిన గూడెం వంశీకృష్ణ కూతురు హాస్టల్‌లో కొద్ది రోజులుగా చదువుతోంది. సెలవులకు ఇంటికి వచ్చిన తనను హాస్టల్‌కి వెళ్లాలని తల్లిదండ్రులు మందలించగా మనస్థాపం చెందిన కూతురు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయలుదేరి వెళ్లగా ఇట్టి విషయాన్ని పరకాల పోలీసులకు సమాచారం అందించారు. పరకాల సీఐ కిషన్ వెంటనే స్పందించి వెంటనే అమ్మాయి ఆచూకి వెతకమని ఆదేశించగా ఎస్ఐ ప్రశాంత్‌బాబు అమ్మాయి ఆచూకి కోసం బస్టాండులో, ఆటో స్టాండులో వెతకగా అమ్మాయి బస్సులో హన్మకొండ వైపు వెళ్తుందని తెలుసుకొని బస్సును చేజ్ చేసి గుడెప్పాడు వద్ద బస్సును ఆపి అమ్మాయిని గుర్తించి పరకాల పోలీస్టేషన్‌కు తీసుకొని వచ్చి అమ్మాయి తల్లిదండ్రులకు సీఐ కిషన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ తర్వాత ఆ అమ్మాయిని పరకాల సిఐ కిషన్ వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు బాలిక తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ధర్మారెడ్డి దుర్మార్గుడు

### మూడు నెలలకు ముచ్చేమటలా

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, జనవరి 25, ప్రభాతవార్త



నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తూ కొండ మురళీధర్‌రావు కంటే కూడా దుర్మార్గుడని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు మొలుగూరి బిక్షపతి ఆరోపించారు. ఫ్లెక్సీల తొలగింపుతో ధర్నా అనంతరం ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పండి పండి నిద్రలేచి వచ్చిన నీవల్ల ఏమవుతుందని వాఖ్యానించడం హ్యాసాన్ని రప్పించిందని చురకలాంటించారు. తాను బిజెపిలోకి చేరి మూడు నెలలే అవుతుందని అప్పుడే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ముచ్చెమటలు పడుతున్నాయని బిక్షపతి వ్యాంగంగా అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోలన కోట్లు ఖర్చు చేసినా ఓటమి ఖాయమన్నారు. నియంతృత్వ పోకడతో బిజెపి ఫెకల్సీలు ఉంటే బీఆర్ఎస్ ఉనికి ఉండదని ఫ్లెక్సీలను తొలగించారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ధర్మారెడ్డిని ఓడించేదాక నిద్రపోనని, నీకాలం చెల్లిందని అన్నారు. టిడిపి, టిఆర్ఎస్‌లో గెలిపించిన చరిత్ర తనదని రాజకీయాలు తనకు కొత్తేమీ కాదని, తను రాజకీయాల్లోకి వచ్చేనప్పుడు ధర్మారెడ్డి ఓనమాలు తీర్చలేదన్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో పరకాలలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణి

రాయపర్తి, జనవరి 25, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గద్దల వెంకటమ్మ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరైన ఒక లక్షా 116 రూపాయలు చెక్కును ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని మైలారం గ్రామంలో గల సాయి బాబా గుడిలో పాదయాత్రగా వచ్చిన సాయిసేవక్ భక్తులకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సాయిబాబాకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఓటు ప్రాధాన్యతపై అవగాహన

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరు అవగాహన కల్పించి, ఓటరుగా పేరు నమోదు చేసేలా అధికారులు కృషి చేయాలని సీపీ ఏవి రంగనాథ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2023ను పురస్కరించుకొని సీపీ రంఘనాథ్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకొని ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటున్నదని అన్నారు. 2011 నుండి జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించుకుం టున్నామని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియ శరవేగంగా జరుగుతున్నదని, 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ఓటర్ కార్డుకు ఆధార్ నంబర్ అనుసంధానం చేయాలని ఆయన అన్నారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఒక మంచి వ్యక్తిని ఎన్నుకునే హక్కు ఓటరుకు మాత్రమే ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల అధ్యక్ష పాలన గురించి, ఓటు ప్రాధాన్యాత గురించి ఆయన వివరించారు. మనదేశంలో యువత ఎక్కువగా ఉన్నదని, దేశ భవిష్యత్తుకు నిర్ధారించే హక్కు ప్రతి ఒక్క ఓటరుకు ఉన్నదని ఆయన తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఎవరికైనా ఒక్కటి కంటే ఎక్కువ ప్రాంతాలలో ఓటు ఉన్నట్లయితే స్వతగాహాగా వారు తొలగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఓటు ఒక ఆయుధం అని, ఒక మంచి వ్యక్తిని ఎన్నుకునే హక్కును కలిగి ఉంటుందని ఆమె సూచించారు. జిల్లా స్థాయి అధికారులు బూత్ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిదులు, ఎన్.జీవోలు గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని, విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు నమోదుకు సంవత్సరంలో 4 సార్లు అవకాశం కల్పిస్తున్నట్లు, జనవరి 1వ తేదిన ఏప్రిల్ 1వ తేదిన జులై 1వ తేదిన అక్టోబర్ 1వ తేదిన అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లాలోని ఓటరు నమోదు శాతం తక్కువగా ఉన్నదని ప్రస్తుతం జాతీయ ఓటరు నమోదు నిష్పత్తిని చేరుకుంటామని సూచించారు. ఎన్నికల సమయంలో 18 సంవత్సరాలు దాటిన వారందరు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు అయి, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, ఆర్డీవో రాములు, డీఆర్డీఏ శ్రీనివాస్, డీఎంఒ శ్రీనివాస్, తదితర జిల్లా స్థాయి అధికారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ స్పోర్ట్స్, ఎన్వైకే విద్యార్థులు, వాలెంటెర్లు పాల్గొన్నారు.






# మానుకోటలో అమ్మిన మున్సిపల్ రోడ్డును పునరుద్దరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మహబూబాబాద్ మున్సిపాలిటి 18వ వార్డు పరిధిలో సూర్యాటాకీస్ ఎదురుగా ఏపిఎస్ఎఫ్‌సి మేనేజర్ పేరుతో అమ్మిన మున్సిపల్ రోడ్డును కాలనీ వాసుల సౌకర్యం కోసం తిరిగి పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుదవారం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా గల ఎస్ఎఫ్‌సి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారథి రోడ్డు మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటి 18వ వార్డు పరిధిలో ఇండ్లు, ఇండ్ల స్థలాల మధ్యలో గల 20 ఫీట్ల మున్సిపల్ రోడ్డును వేలం పాట ద్వారా ఎఫ్ఎఫ్‌సి అమ్మడంతో రోడ్డు సౌకర్యం లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దీనిపై ఎఫ్ఎఫ్‌సి అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజా రోడ్డును పునరుద్దరించాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్‌సి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్‌సారథిరెడ్డితో పాటు సిపిఐ జిల్లా నాయకులు పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, ఇంటి యజమానులు సుంకరి అప్పారావు, జి.కిషోర్, జలగం ప్రవీణ్, రేషపల్లి సాయి, చిరంజీవి, రేషపల్లి తరుణ్, దప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

మంగపేట జనవరి25, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని నరేందర్‌రావుపేట గ్రామానికి చెందిన కోడెం సత్యనారాయణ(22) వరి పొలంలో దమ్ము ట్రాక్టర్ చేయడానికి గాంధీనగర్ నుండి పూరేడుపల్లికి వెళ్ళుతున్న క్రమంలో అదుపుతప్పి ప్రక్కనే ఉన్న పొలంలో ట్రాక్టర్ బోల్తా పడటంతో ట్రాక్టర్ క్రింద డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు.

అతివేగమే ప్రాణం తీసిందా అంటే అవుననే అంటున్నారు ఆగ్రామ ప్రజలు. సత్యనారాయణ రోజూ లాగానే తన వ్యవసాయ భూమిలో నాటు వేస్తున్న క్రమంలో గాంధీనగర్ నుండి పూరేడుపల్లికి దమ్ము చక్రాలతో ట్రాక్టర్‌ను తీసుకెళ్ళుతున్న క్రమంలో

వేగంగా వెళ్ళుతుండటంతో ట్రాక్టర్ అదుపుతప్పి ప్రక్కనే ఉన్న పంట పొలంలో బోల్తా పడటంతో ట్రాక్టర్ క్రింద సత్యనారాయణ ఇరుక్కుని ఉండటంతో అక్కడే ఉన్న రైతులు ట్రాక్టర్‌ను ప్రక్కకు తీసి ఆయన్ను బయటకు తీయడంతో అప్పటికే సత్యనారాయణ మృతి చెందాడు. వాహనాలు నడిపే సమయంలో అతివేగం వద్దని అనేక సార్లు చెప్పినా పట్టించుకోకవడం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతీ సంవత్సరం అనేక సంఘటనలు జరుగుతున్నా వాహనాలు నడిపే సమయంలో అజాగ్రత్తగా వ్యవహరించడం మానుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ మూడవసెమిస్టర్, ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, కేయూపరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఐలయ్య మాట్లాడుతూ బీఏ మూడవ సెమిస్టర్‌లో మొత్తం 328మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఇందులో 108మంది 57.31శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, అదేవిధంగా బీకాం విభాగంలో 211మంది విద్యార్థులు పరీక్ష రాయగా 119మంది విద్యార్థులు 56.39శాతం ఉత్తీర్ణత సాధించారని, అదేవిధంగా బీఎస్సీ విభాగంలో 409మంది విద్యార్థులు పరీక్ష రాయగా 161మంది 39.36శాతం ఉత్తీర్ణత సాధించారని మొత్తం బీఏ, బీకాం, బీఎస్సీ మూడో సెమిస్టర్ విద్యార్థులు 948మంది విద్యార్థులు పరీక్షరాయగా 468మంది మొత్తంగా 49.36శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఐదవ సెమిస్టర్‌లో బీఏ విభాగంలో 261మంది విద్యార్థులకు గాను 184మంది విద్యార్థులు 70.40శాతం ఉత్తీర్ణత సాధించారని, బీకాం విభాగంలో 165మంది విద్యార్థులు పరీక్షరాయగా 118మంది 71.51శాతంతో ఉత్తీర్ణత సాధించారని, బీఎస్సీ విభాగంలో 319మంది విద్యార్థులకు గాను 245మంది 76.80శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు మొత్తం ఐదవ సెమిస్టర్‌లో 745మంది విద్యార్థులుపరీక్షకు హాజరు కాగా, 547మంది విద్యార్థులు 73.42శాతంతో ఉత్తీర్ణత సాధించారన్నారు.ఈ పరీక్షలు ఈనెల 13న నిర్వహించామని, కేవలం 12రోజులలో ఫలితాలు విడుదల చేసినట్లు తెలిపారు. పరీక్షల రీవాల్యుయేషన్ కొరకు ఫిబ్రవరి 6వ తేదీవరకు ఆన్‌లైన్ ద్వారా 275రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య మల్లారెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రర్ కిష్టయ్య, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్‌రాజు, గిరిప్రసాద్, అంజన్‌రావు, వీరస్వామి, రాజశేఖర్, చిర్రరాజు, సురేష్, పుల్ల రమేష్ పాల్గొన్నారు.

## కంటివెలుగుతో దృష్టిలోపాలు సరి చేసుకోండి

-జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య

ములుగుజిల్లా, ప్రభాతవార్త:



ములుగు జిల్లాలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాల ద్వారా ప్రజలు వారి దృష్టిలోపాలను దూరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఇట్టి పరీక్షా శిబిరం ద్వారా కలెక్టరేట్లోని అందరు ఉద్యోగస్తులు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలని, ఈ శిబిరాలలో దృష్టిలోపం ఉన్నట్లుగా గుర్తించిన వారికి వెంటనే శిబిరంలోనే రీడింగ్ కళ్లద్దాలను అందజేయాలని సూచించారు. దృష్టిలోపం అధికంగా ఉన్నవారి కొరకు ప్రిస్క్రైబ్డ కళ్లద్దాలను శిబిరం నుండి ఆర్డర్ చేసి అందజేసేలా చూడాలని తెలిపారు. ఈ యొక్క శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య స్వయంగా కంటి వెలుగు శిబిరానికి విచ్చేసిన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ములుగు జిల్లా కంటి వెలుగు నోడల్ ఆఫీసర్ డాక్టర్ పవన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయభాస్కర్, సూపర్ ఇంటెండెంట్ విశ్వప్రసాద్, తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, వైద్య సిబ్బంది రాజన్న, ఆప్తాల్మిక్ ఆఫీసర్, హెచ్.ఇ.భాస్కర్, ఏఎన్ఎమ్స్ ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో సమీక్ష

మంగపేట జనవరి25, ప్రభాతవార్త

మంగపేట మండలంలో రెవెన్యూ సదస్సుల పురోగతిపై బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వైవీ గణేష్(రెవెన్యూ), అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న కంటివెలుగు కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ సందర్శించారు. అక్కడ వైద్యులు ఏవిధంగా కంటి పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కస్తూరిబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్దాశ్రమంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ వైద్యాధికారులు జబ్బూరు మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, వైద్యులు నగేష్, సుస్మిత, నాగ అణ్వేష్, సంధ్య, ఆప్తోమెట్రిక్ అధికారి సుష్మ, హెల్త్ సూపర్‌వైజర్ గంగ, ఏఎన్ఎం జమునా, ఆశా కార్యకర్తలు, మహిళా మండల అధ్యక్షురాలు కొమురగిరి సామ్రాజ్యం, కేశవరావు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :

కేయూ చరిత్ర, టూరిజం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చరిత్ర టూరిజం మేనేజ్మెంట్ విభాగం అధిపతి ఆచార్య కె.విజయబాబు మాట్లాడుతూ భారతదేశం భిన్న సంస్కృతులకు నిలయమన్నారు. పర్యాటకం ద్వారా భారతదేశానికి విదేశీ మారకం లభిస్తుందన్నారు. ఆచార్య కనకరత్నం డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ కెవిఎస్ నరేందర్,డాక్టర్ కృష్ణ, సుమంత్, డాక్టర్ ఎ.కుమారస్వామి, డాక్టర్ కె.నాగేశ్వర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో తొమ్మిదిమంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో జరుగుతున్న కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 9మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

నర్సంపేట వార్త

# బీఆర్ఎస్, బిజెపిలకు గుణపాఠం చెప్పాలి



**నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త**
టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు వచ్చే ఎన్నికలల్లో గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమాయత్తం కావాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత ఎన్నికలల్లో భాగంగా ఏఐసిసి సభ్యులు మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కమిటి అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో మూడవ డివిజన్ కార్యకర్తల సమావేశంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర, దేశ ప్రజలను మోసం చేస్తూ నిత్యవసర సరుకుల ధరలు పెంచి పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తున్న 9 ఏళ్ల ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారని ఇందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా మద్దతును కూడగట్టాలన్నారు. కమిటీ బాధ్యులు నిమిత్తం ప్రజా సమక్షంలోనే ఉండి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు బాట వేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, ఓబీసీ పట్టణ అధ్యక్షులు ఓర్సు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**3వ డివిజన్ కమిటి ఎన్నిక...**

3వ డివిజన్ అధ్యక్షులుగా కోరే సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా ఎదరబోయిన రాజేందర్, ఓర్సు రాజు, ప్రధాన కార్యదర్శిగా సూరబోయిన శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా ముత్యాల వీరేందర్, కోశాధికారిగా కాడబోయిన ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా ఎదరబోయిన వీరస్వామి, తోట వెంకన్న, సూరబోయిన రమేష్, గౌరవ సలహాదారులుగా వేల్పుల కుమారస్వామి, బీరం భాస్కర్‌రెడ్డి, ఎదరబోయిన లక్ష్మినర్సు, బచ్చగంటి కృష్ణ, జన్ను మురళిలు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా ఎదరబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మచ్చకంటి మనోజ్, ప్రధాన కార్యదర్శి గుజ్జుల మల్లికార్జున్, సహాయకార్యదర్శి గొర్రె సుమన్, కోశాధికారిగా బానోతు వెంకన్న, సభ్యులుగా ఎదరబోయిన ప్రశాంత్, గౌరవ సలహదాఆరులుగా నాగరాజు, మైసూ సుధాకర్, జన్ను సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ఆర్ఎస్ఎస్



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**
మహిళలపై జరిగే అత్యాచారాలు, ఆగాయిత్యాలను కట్టడి చేసేందుకు చేసిన చట్టాలను బిజెపి, ఆర్ఎస్ఎస్ వర్గాలు నిర్వీర్యం చేస్తున్నాయని పివోడబ్ల్యూ జిల్లా నాయకురాలు సుగుణ పేర్కొన్నారు. ఈ సంరద్భంగా మండలంలోని కొండాపూర్ శివారు మురళినగర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి, మహిళా వ్యతిరేక విధానాలకు నిరసనగా మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటి అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుగుణ మాట్లాడుతూ స్త్రీలను ఇంటికే పరిమితం చేసే విధానాలు ప్రధాని నరేంద్రమోడి, ఆర్ఎస్ఎస్‌లు చేస్తున్నాయని ఆమె దుయ్యబట్టారు. మహిళా చట్టాలను నిర్వీర్యం చేసే ప్రమాధం ఉందని మహిళల హక్కుల కోసం నిర్వీరామంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. దీని కోసం ఈ నెల మహబూబాబాద్‌లో ఛలో మహబూబాబాద్ అనే కార్యక్రమాన్ని చేయనున్నట్లు ఈ నెల 28, 29లలో జరుగనున్న రాష్ట్ర మహాసభల్లో ఉద్యమాలకు రూపకల్పన నిర్ణయించబడుతాయని ఆమె తెలిపారు. మహిళా ప్రదర్శనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మల్లక్క, విజయ, సమ్మక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**
బాల్యదశ నుండి బాలికలు పౌషికాహారాన్ని సమపాల్లలో తీసుకుంటేనే ఎదుగుదలతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా బాలికలు ఉంటారని ప్రవచన కోకిల, అర్ధదర్శి విదూషిమని మోటివేషనల్ స్పీకర్ అనంతలక్ష్మి నందివద పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేకాధికారి సునిత అధ్యక్షతన జెడి ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి పాఠశాలను సందర్శించి విద్యార్థినీల మానసిక వ్యక్తిత్వ వికాసఅభివృద్ధికి తోడ్పడే దశగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు పరిసరాలను పరిశుభ్రత శారీరక, మానసిక దైర్యం గురించిన విషయాలను తెలియజేశారు. ప్రతి బాలిక ఆరోగ్యంగా ఉండా లంటే తినే ఆహారంలో నాణ్యత, యోగాలాంటివి చేయాలని తల్లిదండ్రులు, గురువుల పట్ల విదేయతలను కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్టు శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వారి లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించాలని తద్వారా సమాజంలోని ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు దోహదపడుతాయని అన్నారు. ప్రతి బాలిక మనోధైర్యాన్ని కోల్పో కుండా లక్ష్య సాధన వైపు అడుగు వేయాలని వారు సూచించారు. అనంతరం వక్తలకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పట్టించుకోని పాలకులు



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**
ఆరుకాలం కష్టపడి శ్రమనే పెట్టుబడిగా అహర్నిషలు కృషి చేస్తూ అందరికి అన్నంపెట్టే రైతులను పాలకులు పట్టించుకోవడం లేదని రైతు కూలీ సంఘం మండల బాధ్యులు కడియాల మనోహర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు కూలీ సంఘం క్యాలెండర్‌ను సంబందిత నాయకులు బొడిగె సమ్మయ్య, ఇస్లావత్ రవి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను రైతులు పేదలపై విద్యుత్ బిల్లులో భాగంగా అదనంగా ఏసిడి ఛార్జీల పేరుతో వసూలు చేస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని పత్తికి క్వింటాకు 15వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు ప్రతి నెల ఐదు వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని పేర్కొన్నారు. దీనిలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్ వాహన ర్యాలీ చేయనున్నట్లు ఈ కార్యక్రమం గురువారం జరుగుతుందన్నారు. ఇందులో అన్ని గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడిగె ఐలయ్య, పల్లె రవి, ఇస్లావత్ నరేష్, నారాయణ స్వామి, యేసోబు, గంగారపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధే టిఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయం



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి కేసిఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నల్లబెల్లి ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రేలకుంట గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచ్ సిద్దూరి రత్నాకర్‌రావు అధ్యక్షతన 40లక్షల రూపాల వ్యయంతో ఇటీవల మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని అంతర్గత రోడ్లను ఏర్పాటు చేసి ప్రజా సౌకర్యాలను మెరుగు పరిచేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగానే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరి అయ్యాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఎలబోయిన సుస్మిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, జనవరి 25, ప్రభాతవార్త**
కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిదని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండ ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఐదో రోజుకు చేరుకుంది. అనంతరం కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లల్లో నలకలు పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కళ్లను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, డాక్టర్లు పవన్‌కుమార్, వనమాల, హెచ్ఇవో సాంబయ్య, సూపర్‌వైజర్ రవీందర్, స్టాఫ్‌నర్సు సబిత, నరేష్, ఏపిఎం రాజ్‌కుమార్, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, సాయికృష్ణ, చాణిక్య, ఏఎన్ఎం భవాణి, సరస్వతి, ఆపరేటర్, ప్రవీణ్‌కుమార్, ఆశాకార్యకర్తలు, సరళ, సునితలు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి, జనవరి 25, ప్రభాతవార్త**
ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విపలం అయ్యారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాచర్ల దేవేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు కంటి వెలుగు పరీక్షలు చేసి ఆదుకోవాలన్నారు. అందరికి కంటి పరీక్షలు చేయాలన్నారు. చిన్నపిల్లలకు కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లను అందజేయాలన్నారు. కంటి వెలుగు పరీక్షలు చేసి చూపు మందగించిన చిన్నపిల్లలకు చూపు మెరుగుపడేలా చేయాలన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలకు ప్రోత్సాహాలు ఎప్పుడు ఇస్తారన్నారు. గత పాలకులు ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలకు పదిలక్షలు ఇస్తామని చెప్పిన పాలకులు ఇప్పటికి కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే ఆ గ్రామపంచాయతీలకు వచ్చేవిధంగా చూడాలన్నారు.

# వెంకటాపూర్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త : ములుగు జిల్లా స్థాయిలో జరిగిన ఎలక్యూషన్ పోటీలో జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ విద్యార్థి రుత్వేష్ మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ ఓటర్స్ డే ను పురస్కరించుకొని బుధవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన జాతీయ ఓటర్స్ డే సందర్భంగా జరిగిన పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ మేరకు ప్రథమ స్థానంలో నిలిచిన రుత్వేష్ కు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. రుత్వేషను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనగాం బాబురావును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందిన రుత్వేష్‌ను, ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయులను ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్ అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, కిరణ్ కుమార్, సాంబయ్య, మహేష్, అంబేద్కర్, శ్రీనివాస్, నాగేందర్, జ్యోత్స్న, రికార్డు అసిస్టెంట్ సత్యం, సీఆర్పీ కుమార్ పాడియా పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు పెరిగాయి

**తపాలాశాఖ ములుగు ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రామ్మూర్తి**

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త : తపాలాశాఖ లోని అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు పెరిగాయని, ములుగు సబ్ డివిజన్ తపాలాశాఖ ఇన్స్‌పెక్టర్ సిహెచ్. రామ్మూర్తి అన్నారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పోదుపు పథకాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు సవరిస్తూ ఉంటుందని, ఇందులో భాగంగా జనవరి 1 నుండి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెంచిందని, వాటికి సంబంధించిన వివిధ స్కీముల వడ్డీ రేట్లను వివరించారు. సేవింగ్స్ అకౌంట్ 4 శాతం, రికర్రింగ్ డిపాజిట్ అకౌంట్ 5.8 శాతం, టైం డిపాజిట్ అకౌంట్ సంవత్సరానికి 6.6 శాతం, 2 సంవత్సరాలకు 6.8 శాతం, 3 సంవత్సరాలకు 6.9 శాతం, 5 సంవత్సరాలకు 7 శాతం, మంత్లీ ఇన్కమ్ స్కీం అకౌంట్ సంవత్సరానికి 7.1 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అకౌంట్ 7 శాతం, కిసాన్ వికాస్ 7.2 శాతం, సీనియర్ సిటిజెన్ అకౌంట్ కి 8 శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్‌కి



7.6 శాతం, పిపిఎఫ్ అకౌంట్‌కి 7.1 శాతం వడ్డీ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# సహజ పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత



**జంతువులపై కరుణ చూపించాలి జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త : అడవులు, నదులు, వన్యప్రాణులతో పాటు సహజ పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా. కళకోట విజయ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన జంతు సంరక్షణ పక్షోత్సవాల కరపత్రాను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, నదులు, వన్యప్రాణులను పరిరక్షించాలని ఆయన సూచించారు. జంతువులపై కరుణ, దయ, జాలి చూపించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. కరుణాకర్, డా. నర్సింహా, డా. నవత, డా. విజయలక్ష్మి మరియు సిబ్బంది బి. ప్రసన్న, ఎం. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర అసౌకర్యాల నడుమ విద్యాభ్యాసం



**-శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్‌లో విద్యార్థులు**

మంగపేట రూరల్,ప్రభాతవార్త: మంగపేట మండలం రాజుపేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ 2లో కింద ఫ్లోరింగ్ పగిలి పందికొక్కులు పెద్ద గుంతలు చేశాయి. ఆ గుంతలలోకి పాములు చేరి నివాసం ఉంటున్నాయి. ఆ గుంతలలో పలుమార్లు కట్లపాములను పిల్లల తల్లిదండ్రులతో పాటు అంగన్వాడి టీచర్ కూడా చూశారని అంగన్వాడి సెంటర్ టీచర్ మేరీ కమల తెలియజేశారు. అలా గుంతలో పాములను పలుమార్లు చూసిన పిల్లల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని, స్కూల్‌కి పంపించమని అడిగితే పిల్లల్ని పంపించడం లేదని అన్నారు. దానికి తోడు ఈ మధ్యకాలంలో కోతుల గుంపు స్కూల్లో ఉండే పప్పు, బియ్యంకు అలవాటు పడి పిల్లలపై దాడి చేస్తున్నాయని అంగన్వాడి సెంటర్లో గదిలోపట బయట వరండాలో మొత్తం గుంతలు మయంగా మారడం వలన స్కూల్ చుట్టూ ఉన్న పొదలలో నుంచి కట్లపాములు తరచూ వస్తున్నాయి. ఫ్లోరింగ్ పగిలి గుంతలుగా ఉండడంతో ఆ గుంతలను పందికొక్కులు నివాసం చేసుకుని బియ్యం, పప్పులు తింటున్నాయి. పందికొక్కుల మూలాన చిన్న గుంతలు కాస్త పెద్దగా మారాయి. స్కూల్లోకి వచ్చిన కట్లపాములు ఆ గుంతలలోకి వెళ్తున్నాయి. కిటికీ తలుపులకు బెడం లేకపోవడంతో ఈ మధ్యకాలంలో కోతుల గుంపు కిటికీ లోంచి లోపలికి వెళ్లి అక్కడున్న బియ్యం, పప్పులు తింటూ పాల ప్యాకెట్లను చింపి త్రాగుతూ వంట సామాగ్రిని చిందరవందర చేస్తున్నాయి. గుడ్లను పగలకొడుతున్నాయి. ఈ విషయాలు పలుసార్లు అధికారులకు తెలియజేశారని, అయినా కూడా ఇప్పటికీ స్పందన లేదు. పప్పు బియ్యానికి అలవాటు పడ్డ కోతులు పిల్లలపై దాడికి దిగడంతో పిల్లలు తీవ్ర భయాందోళనకు గురై స్కూల్‌కి రావడానికి ఇష్టపడడం లేదు. ఇది గమనించిన పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు భద్రత లేదని తల్లిదండ్రులు కూడా పిల్లలని స్కూలుకు పంపించాము అని చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడం కోసం గత 8 నెలలుగా పోరాటం చేస్తున్నానని పలుమార్లు మా సూపర్వైజర్ విజయలక్ష్మికి సిడిపిఓ హేమలతకి, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రకి, ఎంపీటీసికి కూడా చెప్పామని ఎంపీటీసి గత 4 నెల క్రితం పంచాయతీ కార్యదర్శికి అంగన్వాడికి సంబంధించిన మరమ్మత్తులు చేపించమని ఆదేశాలు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి ఇప్పటికైనా స్పందించి అంగన్వాడి స్కూల్ మరమ్మత్తులు చేపట్టి పిల్లల భవిష్యత్తు కాపాడాలని అంగన్వాడి టీచర్‌తో పాటు పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏటూరునాగారం ప్రాజెక్ట్, మల్లూరు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్లను వివరణ కోరగా ప్రస్తుతం ఉంటున్నటువంటి పాఠశాల అంగన్వాడి పాఠశాల కాకపోవడంతో అంగన్వాడి పాఠశాలకు కావలసిన అనువైన సదుపాయాలు లేకపోవడం వలన వేరేచోట ఒక రూమ్ కిరాయికి తీసుకుని అంగన్వాడి సెంటర్‌ని అక్కడికి మార్చుతామని వారు వివరణ ఇచ్చారు.

## ములుగు వార్త

### ఓటును మించిన ఆయుధం లేదు



ఏటూర్‌నాగారం, జనవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కును మించిన ఆయుధం లేదని, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు 'ఓటు' అని అన్నారు. భారతదేశ పౌరులమైన మనం ప్రజా స్వామ్యంపై విశ్వాశంతో ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఎన్నికలలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. యువతపై దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, యువత స్వరం వారి భవిష్యత్‌కు నాంది అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సంజీవ, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సీనియారిటి జాబితా పారదర్శకంగా ఉండాలి

**పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**

**పీఆర్టీయుటిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి యాకుబ్ రెడ్డి**

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా పారదర్శకంగా ఉండాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణినికి పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డిలు బుధవారం ఇచ్చిన మెమోరండంలో పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రమోషన్స్, బదిలీల జాబితాలు సక్రమంగా రూపొందించక ఉపాధ్యాయులు గందరగోళానికి గురయ్యారని, చాలా మందికి అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ నెల 27 నుండి జరుగబోయే ప్రమోషన్స్, బదిలీల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు కె. నాగేశ్వర్ రావు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా స్థాయిలో జరిగిన ఎలక్యూషన్ పోటీలో జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ విద్యార్థి రుత్వేష్ మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ ఓటర్స్ డే ను పురస్కరించుకొని బుధవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన జాతీయ ఓటర్స్ డే సందర్భంగా జరిగిన పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ మేరకు ప్రథమ స్థానంలో నిలిచిన రుత్వేష్ కు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. రుత్వేషను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనగాం బాబురావును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందిన రుత్వేష్‌ను, ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయులను ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిరోజ్, కిరణ్ కుమార్, సాంబయ్య, మహేష్, అంబేద్కర్, శ్రీనివాస్, నాగేందర్, జ్యోత్స్న, రికార్డు అసిస్టెంట్ సత్యం, సీఆర్పీ కుమార్ పాడియా పాల్గొన్నారు.

## భాధ్యతాయుతంగా కంటి పరీక్షలు నిర్వహించాలి

### శిబిరాలను సందర్శించిన డిటిడిఓ

**గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమం క్రింది నిర్వహిస్తున్న శిబిరాల్లో వైద్యులు, సిబ్బంది భాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కంటి పరీక్షలకు వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని కంటి వెలుగు మండల ప్రత్యేకాధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎర్రయ్య కోరారు. మండలంలోని అయోధ్యాపురం, దామరవంచ, చంద్రుగూడెం ప్రాంతాలలో నిర్వహిస్తున్న శిబిరాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. పరీక్షలకు వచ్చే వారి పట్ల వ్యవహరించాల్సి న తీరు గురించి వివరించారు. పేషంట్ల పట్ల సౌమ్యంగా వ్యవహరిస్తూ వారి సమస్యల గురించి క్షుణ్ణంగా వివరించాలని కోరారు. ప్రజలు ఎక్కువ మంది శిబిరాలకు వచ్చే విధంగా వస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. శిబిరాల వద్ద మంచినీరు అందుబాటులో ఉంచాలని, పరీక్షలకు వచ్చే వారిని ఎండలో ఉంచకుండా టెంటు నీడన కూర్చోబెట్టాలని సూచించారు. గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతంలో బుధవారం నిర్వహించిన శిబిరంలో బఫర్ బృందం కంటి పరీక్షలు నిర్వహించగా ఎఆర్ యంత్రం నివేదికలకు సంబంధించి పేపర్ రోల్ స అ ందుబాటులో లేవని కొంతమందికి కంప్యూటర్ రీడింగ్ నివేదికలు



అందజేయలేదని తెలిసింది. మిగతా పరీక్షలు యదావిధిగానే నిర్వహించిన వైద్యులు అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు అందజేసారు. ఇదిలా ఉండగా మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలో కంటి వెలుగు ప్రారంభించిన నాటి నుండి బుధవారం వరకు 3240 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి ఇందులో 546 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణి చేసినట్లు ఆయా పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబులు తెలిపారు. మరో 218 మందికి వారి సైట్ స్థాయిని బట్టి కంటి అద్దాలు తయారు చేసేందుకు రెఫర్ చేసినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 26న శిబిరాల నిర్వహణ ఉండదని, తిరిగి 27 నుండి యదావిధిగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## కుట్టు మిషన్ల శిక్షణ ద్వారా కుటుంబానికి చేయూత లభిస్తుంది

## కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి, జనవరి 25, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా బలపడితే ఆ కుటుంబం మొత్తం బలపడుతుంది అని, అందుకే మహిళలను పైకి తీసుకొచ్చేందుకు సీఎం కేసిఆర్ అనేక పతకాలు పెట్టి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుదవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో గ్రామీణ పేదరిక నిర్మూలన స్త్రీ నిధి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు కుట్లు మిషన్ల ఉచిత శిక్షణా తరగతులను కలెక్టర్ బి.గోపితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావడం వల్ల ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని అన్నారు. గతంలో మహిళలు బయటకు రావడానికి కూడా ఆలోచించే వారనీ, ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉన్నారనీ అన్నారు. మహిళల కోసం డ్వాక్రా గ్రూపులను మహానుబావుడు ఎన్జీరామారావు ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం కేసిఆర్ మహిళల కోసం అనేక కార్యక్రమాలు పెట్టి వారిని పటిష్ట పరుస్తున్నాడు. సీఎం కేసిఆర్ దూర దృష్టితో మహిళలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మహిళలకు మంచి చేసే ఈ కుట్టు మిషన్ల కోసం సీఎం కేసిఆర్ గారి వద్దకు వెళ్తే మంచి ఆలోచన చేశావు అన్నారు. వెంటనే ప్రారంభించేందుకు ప్రోత్సహించారని తెలిపారు. దీంతో ఈ పథకాన్ని మొదట పాలకుర్తి నియోజకవర్గంలో పెట్టాను. ప్రతి మహిళలకు శిక్షణ ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు. దీంతో పాటు సోలార్ పవర్ పథకాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం నుంచి ప్రారంభం చేస్తున్నాను. దీనిని మీరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకంలో లక్ష రూపాయలు స్త్రీ నిధి నుంచి రుణం అందుతుంది. 40వేలు సబ్సిడీ వస్తుంది. మూడు వేలు మీరు పెట్టుకుంటే సరిపోతుంది. ఐదు ఏళ్ల పాటు నెలకు 2243 రూపాయలు చెల్లిస్తే సొంతం అవుతుంది. 30 ఏళ్లు బిల్లు లేకుండా కరెంటు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమతి అశ్విని తానాజీ, వాకాడే, డిఆర్‌డివో సంపత్‌రావు, ఎంపిపి కినుగూ ఎనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, అడీషనల్ డీఆర్‌డివో శ్రీనివాస్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జి.కిషన్, మండల సమైక్య అధ్యక్షురాలు అమరావతి, బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు నరిసింహనాయక్, ప్రధాన కార్యదర్శి పూస మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి ఉస్మాన్, తక్కలపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు.





## ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

### అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మరిపెడ, జనవరి 25, ప్రభాతవార్త:**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ కంటివెలుగు కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమంలో అధికారుల పనితీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్యమైనవన్నారు. అందుకే పేద ప్రనజల మీద ఆర్థికభారం పడకుండా ప్రభుత్వమే కోట్ల రూపాయలు వెచ్చించి ఈ కార్యక్రమానికి సిఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. వైద్యసిబ్బంది ఈ కార్యక్రమంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి వయోవృద్ధులను ఇంటి నుండి కంటి వైద్య శిభిరానికి ఆటోలలో తీసుకురావాలన్నారు. ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటా తిరిగి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్ చిత్తనూరి అనూష వెంకన్న, ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్, ఎపిఎం రాములు, ఎపివో మంగమ్మ, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య



**మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాంధీ స్మారక నిధి సౌత్‌జోన్ కాన్ఫరెన్సులో తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య ప్రజలకు బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు కృషి చేసి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, వారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కర్నాటక రాష్ట్రం బెంగళూరులో ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన సౌత్ జోన్ గాంధీ స్మార్త అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గాంధీయవాది, తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య, తెలంగాణ గాంధీ స్మారక నిధి కార్యదర్శి కోదాటి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ సూక్తులను, ఆశయాలను ప్రజలందరూ అలవర్చుకొని వారి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులు కావాలన్నారు. అదేవిధంగా బెంగళూరులోని కస్తూర్భా పిల్లల ఆశ్రమాన్ని ప్రతినిధులు సందర్శించి ఆశ్రమ అభివృద్ధి కోసం విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సౌత్‌జోన్ గాంధీ స్మార్త నిధి ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి గాంధీయవాదులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్న యువకుడి అరెస్ట్

### వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి వెంకట లక్ష్మి

**వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 25:**

వరంగల్ కమీషనరేట్ పరిదిలో యువతి ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్న యువకుడిని గీసుగొండ ఇన్స్‌పెక్టర్ సట్ల రాజు ఆద్వర్యలో సైబర్ క్రైం పోలీసులు, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబందించి వివరాలు వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి వెంకట లక్ష్మి వెల్లడిస్తూ వరంగల్ మండలం దూపకుంట గ్రామానికి చెందిన జన్ను విజయ్‌కుమార్ గత సంవత్సరంగా అదే గ్రామానికి చెందిన యువతితో ఫోన్ ద్వారా చాటింగ్ చేసేవాడు. ఈ క్రమంలో వారి మద్యన ప్రేమ వ్యవహారం మోదలు అయ్యిందని బాదితురాలు అక్క దృష్టికి రావడంతో నిందుతుడిని మందలించారు. దీనితో కక్ష పెంచుకున్న నిందుతుడు అమ్మాయి ఫోటోలు అశ్లీల రీతిలో మార్ఫింగ్ చేసి హాదితురాలిని బ్లాక్ మెయిల్ చేస్తూ అమ్మాయి ఫోన్‌కే పంపాడు. ఆ తర్వాత సామాజిక మాద్యమాల్లో ప్రచురితం చేస్తానని బెదిరంపులకు పాల్పడడంతో భాదితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు గీసుగిండ పోలీసులు కమీషనరేట్ క్రైం విభాగం సంయుక్తంగా నిందుతున్ని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. మహిళలపై ఎలాంటి అసభ్య కరమైన పోస్టింగులు లేదా ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన నగర మేయర్, కమీషనర్

### అభివృద్ధి, సుందరీకరణ పనుల క్షేత్రస్థాయిలో పరిశీలన



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

భద్రకాళి బండ్ ఏర్పాటు చేస్తున్న 150 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు పనులను నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ ప్రావీణ్యలు బుధవారం పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్లు జీడబ్ల్యూఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో క్షేత్రస్థాయిలో భద్రకాళి బండ్‌పై సి జోన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులైన ల్యాండ్ స్కేపింగ్, గ్రాండ్ఎంట్రెన్స్, ఎలక్ట్రికల్, టాయిలెట్, గ్రానైట్ పనులను గ్రేనరీ ఏర్పాట్లు పరిశీలించి, తగు సూచనలు చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులన్నీ నాణ్యతతో చేయాలని ఇంజనీరింగ్అధికారులకు గుత్తేదారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీహెచ్ఓ శ్రీనివాస్‌రావు, ఈఈ సంజయ్ కుమార్, డీఈ రవికుమార్, ఏఈలు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ జనతా పార్టీలో పలువురు చేరిక

ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 25:

మండలంలోని దండేపల్లి గ్రామంలో బిజెపి అధినక్షుడు కుడితాడి చిరంజీవి ఆద్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు సూర్యపేట జిల్లా ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, వృక్ష సంపద ప్రసాద దాత హుస్నాబాద్ నియోజక వర్గ నాయకులు జన్నపురెడ్డి సురెందర్ రెడ్డి సమక్షంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యాక్షుడు పల్లెపాటి మధుకర్, ఆడెపు కోవర్ధన్, ఆరెపల్లి గోవర్ధన్, నాయకులు సాలెంకి రాజేశ్వర్ రావు, దండెపల్లి గ్రామ ఇంచార్జి రమణాచారి, బూత్ అధ్యక్షులు వంగ రవిందర్, తిరుపతి, శంకర్, కృపాకర్, కుమార స్వామి, మండల పార్టీ అధ్యక్షులు పైడిపెల్లి పృధ్విరాజ్, నాయకులు ఊసకోయల ప్రకాష్, మాణిక్యాపూర్ ఎంపిటిసి గోపి శర్మ, వాంకె రవిందర్, గోపి కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాల్ని కాపాడుకోవాలి



ఖిల్లా వరంగల్, జనవరి 25, ప్రభాతవార్త:

కరీమాబాద్ 40వ డివిజన్ కార్పోరేటర్ మరుపల్ల రవి తమ తల్లిదండ్రులైన మరుపల్ల బక్కయ్య, లక్ష్మి గార్ల జ్ఞాపకార్థంగా బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ పోటీలలో న్యాయ నిర్ణేతలుగా కళ్యాణపు వెంకటేశ్వర్లు, వంగరి సురేష్, గుడుమెళ్ళ వెంకటేశ్వర్లు, గౌడ రాము, మరుపల్ల గౌతమ్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, మరుపల్ల కాశీశ్వర్, మరుపల్ల కుమారస్వామి, మరుపల్ల ఈశ్వర ప్రసాద్, కళ్యాణపు వెంకటేశ్వర్లు, మరుపల్ల గౌతమ్, మండల లలిత, కొంగండి కోమల, విజయలక్ష్మి, గౌడ రాము, దీక్షిత్, భార్గవ్, అమంచ రవి, కుడికాల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## టిసిఆర్పీఏ క్యాలెండర్ ఆవిష్కరణ



వేలేరు ప్రభాతవార్త జనవరి 25:

టిసిఆర్పీఏ క్యాలెండర్ 2023ను రాష్ట్ర ముఖ్య సలహాదారు వేలేరు సిఆర్పీ మోగిళిచర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు జి.నరేశ్ ఆద్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డా.మహ్మద్ అబ్దుల్ హై సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, రాధ, ఎంఈవో రాంకిషన్ రాజులతో కలిసి డిఈవో హన్మకొండ కార్యాలయంలో బుదవారం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా అబ్దుల్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కార్యలయంలో సిఆర్పీలు ముఖ్య పాత్ర పోషించారని అదే స్పూర్తితో పనిచేయాలని శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎఎస్ సి విజయ్ కుమార్, డిఎల్ఎంటి శ్రీకాంత్, సిఆర్పీలు సిహెచ్ రాజ్ కుమార్, వెంకటేశ్ కె.రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు అండగా ఉంటా

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 25:

మండలంలోని గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో బుధవారం రేణుక దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిదిగా ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుడు తాడి చెట్టుపై నుండి పడి మృతి చెందిన భాదితునికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెల్లి ఆర్థిక సహాయం ఎక్స్‌గ్రేషియా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గీతా కార్మికులకు ప్రత్యేక కమ్యూనిటి హాల్ నిర్మించడంతో పాటు సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి లాండిగా లక్ష్మణరావు, సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, బాలస్వామి కుమారస్వామి, పెరుమాండ్ల పరశురాములు గౌడ్, మండ అశోక్ గౌడ్, పబ్బు రమేశ్ గౌడ్, కుమారి రంజిత్ గౌడ్, జక్కు రాజు గౌడ్, పచ్చిమల్ల రాజేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్య భద్రత



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో 13వ డివిజన్‌కు చెందిన ఆరుగురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందించడం జరిగింది. వివరాల్లోకెళ్తే స్థానిక కార్పోరేటర్ సురేష్ చొరవతో అనారోగ్యానికి గురై చికిత్స పొంది చెక్కులు అందుకున్న వారిలో రాజిరెడ్డి రూ. 2,50,0000/-, రవళి రూ. 28,000/-,నిసార్ అహ్మద్ రూ. 48,000/-, ఇర్ఫాన బేగం 52 వేలు, సొమ్య 14వేలు, అహ్మద్‌ఖాన్ 2లక్షలు, మొత్తంగా 5లక్షల 92వేల విలువగల చెక్కులను లబ్దిదారులకు స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషితో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు స్థానిక కార్పోరేటర్ సురేష్ జోషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్గ మధ్యలో ప్రసవం తల్లీ బిడ్డా క్షేమం



వేలేరు ప్రభాతవార్త జనవరి 25:

మండలంలోని మద్దెల గూడెం గ్రామానికి అవిడొడ్డి స్వరూపను మూడవ కాన్పు నిమిత్తం మెటెర్నిటి దవాఖానాకు తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ వావడంతో మార్గ మధ్యలో బిడ్డకు జన్మనిచ్చింది. ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లింగమూర్తి, డా.నవనీత్ సలహా మేరకు అంబులెన్స్‌లో డెటివెరి చేశారు. తల్లి బిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం తదుపరి చికిత్స నిమిత్తం గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్‌కు తరలించారు. పైలెట్ బిక్షపతి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోరాంచపల్లిలో విషాధం..!

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో రెండో వివాహాన్ని చక్కా కవిత అనే మహిళను వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి ఇద్దరు కలిసి మోరంచపల్లిలో జీవనం కొనసాగిస్తున్నారు. అయితే గత కొద్ది రోజుల కిందట సారయ్యకు గుండె నొప్పి వచ్చింది. అప్పటి నుంచి కులవృత్తిని నిలిపి వేసి ఇరువురు ఇంటికే పరిమితమయ్యారు. ఆసుపత్రి మందులు వాడుతున్నాడు. ఈక్రమంలో నెల నెల ఆసుపత్రి డబ్బులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో సారయ్య తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఆసుపత్రి వెళ్లలేని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులు, బంధువుల సహాయాన్ని కూడా కోరాడు. కానీ ఎవరు స్పందించలేదు. దీంతో తీవ్ర వేదనకు గురి కాగా బుధవారం తెల్లవారుజామున మళ్లీ గుండెపోటు వచ్చి కిందపడ్డాడు. అదే తడవుగా నొప్పి అధికమై అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. ఆసమయంలో అది గ్రహించిన రెండవ భార్య కవిత ఏం చేయాలో పాలు పోక, తన భర్త మరణం తట్టుకోలేక, తనకు ఇంకెవరు దిక్కు లేదనే వేదనతో ఇంట్లోనే చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున వారు ఇంకా మేల్కోనకపోవడంతో ఇదే గ్రామానికి చెందిన దేవేందర్ అనే వ్యక్తి సారయ్యతో పని నిమిత్తం వారి ఇంటికి వెళ్లాడు. ఎంతకీ తలుపులు తీయకుండా ఫోన్‌లు ఎత్తకుండా ఉండడంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు వచ్చి బలవంతంగా డోర్లను తోచి చూడడంతో ఇరువురు భార్యభర్తలు విగత జీవుల్లా పడి ఉన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన భూపాలపల్లి ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం సింగరేణి ఆసుపత్రికి మృతదేహాలను తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. కాగా సారయ్య గుండెపోటుతో మృతి చెందాడా..? లేదా ఇద్దరు కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారా అనే విషయం తెలియాల్సి ఉంది. రెండవ భార్యకు సంతానం లేదు. ఈవిషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. భార్యభర్తలిద్దరూ ఒకేరోజు మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రెడ్డిలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలుచేయాలి

**-డిమాండ్లు నెరవేర్చకుంటే రెడ్డిజేఏసీ ఆధ్వర్యంలో పోరాటం తప్పదు - ఐదువేల కోట్లతో రెడ్డికార్పోరేషన్ ప్రకటించాలి - ర్త్రాష రెడ్డిజేఏసీ అధ్యక్షులు అప్పమ్మ రాంరెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే బీఆర్ఎస్ నాయకులు రెడ్డికార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని నమ్మించి కల్లబొల్లిమాటలతో హామీలు ఇచ్చి తప్పించుకుంటున్నారని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మ రాంరెడ్డి ఆరోపించారు. జనగామ జిల్లాకేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర రెడ్డిజేఏసీ అధ్యక్షులు అప్పమ్మ రాంరెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో రెడ్డిలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డిలలో అనేక మంది నిరుపేదలు కనీసం రెండుపూటలు తిండి తినలేని స్థితిలో ఉన్నారని, రెడ్డికుటుంబాల్లో అనేమంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల చదువులకు దూరం అయ్యారన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రెడ్డికార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని నమ్మించి కల్లబొల్లిమాటలతో హామీలు ఇచ్చి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఐదువేల కోట్లతో రెడ్డి కార్పోరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, ఫిబ్రవరి నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో రెడ్డి కార్పోరేషన్ ప్రకటించాలని డిమాండ్‌చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో జేఏసీ కోశాధికారి చిటుకుల నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వంగాల మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లెల్ల జ్యోతిరెడ్డి, జేఏసీ సిదినదపేట జిల్లా అధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పీసర రాధికారెడ్డి, బండపద్మారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్రి ఉమారెడ్డి, గోదల రమాదేవిరెడ్డి, మాసపేట సునితారెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కలిసి కృషిచేద్దాం

**-ర్త్రాషనాయకులు డా.బొల్లేపల్లి కృష్ణ**



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి25 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని గ్రూపులు లేకుండా కాంగ్రెస పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి అందరం కలిసికట్టుగా కృషిచేద్దామని రాష్ట్రనాయకులు డా.బొల్లేపల్లి కృష్ణ అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తాతల తండ్రుల కాలంనుంచి కాంగ్రెస్‌పార్టీ కొరకు పనిచేశారని తెలిపారు. వైఎస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితుడినై తాను ఇటీవల టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ పార్టీలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ కృషిచేసిందని అన్నారు. అధిష్టానం పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా అభ్యర్థి గెలుపుకొరకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలు దేశానికి అవసరమని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు, భూ పంపిణీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ ఫ్రీ అంబులెన్స్ సర్వీసు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భేతి జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాటి పరిస్థితులను బట్టి 200పింఛన్లు ఇచ్చేవిధానం వైఎస్ఆర్ ప్రవేశపెట్టడం జరిగిందని, అప్పటినుంచి మొదలైన పింఛన్ విధానం వల్లే సీఎం కేసీఆర్ ఇప్పుడు 2వేల పింఛన్ ఇస్తున్నాడన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు మారుపేరుపెట్టి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు చల్లా తిరుపతి,పీసర ఎంపీటీసీ తిరుపతి, జిల్లానాయకులు బత్తిని ఎల్లాగౌడ్, కొడపర్తిరవి, అబ్బని సంపత్, కుక్కల వెంకటస్వామి, తౌటి సునీల్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ర్త్రాష ప్రభుత్వం కులవృత్తులను నిర్వీర్యం చేస్తుంది

**-ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌చార్జి ఉడుగుల రమేష్**



**జనగామ టౌన్, జనవరి25 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కులవృత్తులను నిర్వీర్యం పరచడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌చార్జి ఉడుగుల రమేష్ అన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జనగామ బీజేపీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌చార్జి ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను ఉపయోగించుకుంటున్నారు తప్ప వారి అభివృద్ధిని చేయడం లేదని, రాష్ట్రంలో కులవృత్తులను నిర్వీర్యం పరచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, ప్రతీ బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారే తప్ప వాటిని ఉపయోగించడం లేదన్నారు. బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. బీసీ మంత్రిత్వ శాఖ పేరుకు మాత్రమే ఉంది తప్ప అభివృద్ధి ఏమీ లేదని, గత రెండుసంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించడం లేదని విద్యార్థులు రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతారని అన్నారు. ఈనెల 28న వరంగల్‌లో జరిగే ఒకరోజు శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సందీప్, రాజు, కాసుల శ్రీను, సాయివెంకటేశ్వర్లు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ఒకరికి గాయాలు

**చిల్పూర్, జనవరి25 ప్రభాతవార్త :**
మండలంలోని నష్కల్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. కరుణాపురం జీఎంజె కళాశాలలో తన కుమార్తెను వదిలేసి రఘునాథపల్లి గ్రామానికి తిరిగి వస్తుండగా నష్కల్ బస్‌స్టేజీ వద్ద టీవీఎస్ వాహనాన్ని క్రాస్‌చేస్తుండగా హైదరాబాద్‌నుంచి హన్మకొండ వైపు వెళ్లు కారు ఢీకొట్టడంతో టీవీఎస్ పైనున్న బొమ్మశెట్టి రాజిరెడ్డికి త్రీవగాయాలపాలు కాగా, స్థానికులు 108ద్వారా రాజిరెడ్డిని ఎంజీఎంకు తరలించారు.



## జనగామ వార్త

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**జనగామ, జనవరి25 ప్రభాతవార్త :**
పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శతనందిని పటేల్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 17సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరు తమ పేరును ఓటరునమోదులో చేర్చుకోవాలని సూచించారు. అనంతరం జాతీయ సేవా పథకం మొదటి యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ వాలంటీర్లనుద్దేశించి మాట్లాడారు. అనంతరం జాతీయసేవాపథకం రెండవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ విద్యార్థుల చే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కాపర్తి శ్రీనివాస్, వేముల శేఖర్, మహమ్మద్ అఫ్జల్, లైబ్రేరియన్ రంగన్న, డా.సవ్వాసి శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

**-లింగాలఘణపురంలో..:**

మండలకేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ అంజయ్య విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల భవిష్యత్‌నునిర్దేశించేది ఓటు మాత్రమేనన్నారు. ఓటును దుర్వినియోగం చేస్తే ఐదేళ్లు అనుభవించాల్సి వస్తుందని, పవిత్రమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫణికిషోర్, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, మోడల్‌స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**- కొడకండ్ల..:**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కోలా చంద్రమోహన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఓటు మన జన్మహక్కు ఓటు హక్కును వినియోగించుకుందాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అంటూ విద్యార్థులు ర్యాలీగా ప్రజలను బలోపేతం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**

ఓటుహక్కు వజ్రాయుధమని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్ ఎన్ఎస్ఎస్‌పీవోలు డాక్టర్ జానీ నాయక్, డాక్టర్ మహేందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, గణేష్, ఉపాధ్యాయులతోపాటు రెండువిభాగాలకు సంబంధించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి25 ప్రభాతవార్త :**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పరీక్షా పే చర్చ2023 కార్యక్రమంలో భాగంగా బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌మండలం ఇప్పగూడెం గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి పర్యవేక్షణలో ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలంటే భయం వద్దని, విద్యార్థులు పరీక్షలకు ఒకపండుగలా భావించి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరీక్షలు రాయడం ఇదే మొదటిసారి కాదని, గతంలో ఎన్నో పరీక్షలను రాసిన అనుభవం ఉందని, ఒత్తిడికి లోను కావద్దని విద్యార్థులకు సూచించారు. త్వరలోవిద్యార్థులకు రాబోయే పరీక్షలకు కావాల్సిన ప్యాడ్, పెన్నులతోపాటు కావాల్సిన ఇతర సామాగ్రి అందచేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేట్ లెక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు మందపురం సతీష్, దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, బూత్ ఉపాధ్యక్షులు జయప్రకాష్, బూత్ ప్రధాన కార్యదర్శి సట్ల సురేష్, కార్యదర్శి సట్ల వెంకటరమణ పాల్గొన్నారు.

# ఎస్ఎంసీ ఛైర్మన్ భర్తపై హెచ్ఎం బూతు పురాణం..!

**మల్హార్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ పంతకాని చంద్రకళ భర్త సంపత్‌పై ఇదే పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న లావుడ్యా రమేష్ నాయక్ అనే ప్రధానోపాధ్యాయుడు బండ బూతులు తిట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా కొయ్యూరు ప్రాథమిక పాఠశాల ఛైర్మన్‌గా ఎన్నికై మన ఊరు మన బడి పనుల్లో భాగంగా పాఠశాల భవనం మరమ్మతులు, ప్రహరీ, పేయింటింగ్ తదితర అభివృద్ధి పనులను గుత్తేదారుగా ఎస్ఎంసీ ఛైర్మన్ చంద్రకళ భర్త సంపత్ పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈక్రమంలో పాఠశాల మరమ్మతులు చేస్తున్న సిమెంటు ఇటుకలు, పరుపు బండలు తదితర మెటీరియల్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్నట్లుగా తెలిపారు. కాగా



వాటిని తన ఇంటి వద్దకు తరలిస్తుండగా పాఠశాల హెచ్ఎంకు తాము పాఠశాల అభివృద్ధి పనులు చేయడం ఇష్టం లేక దురుద్దేశ్యంతో ఇష్టం మొచ్చిటన్లు బూతుపురాణం తిట్టినట్లు ఆరోపించారు. ఎస్ఎంసీ ఛైర్మన్‌గా మహిళనైన నాపై కూడా అనేక సార్లు మానసికంగా అసభ్యకరమైన పదజాలంతో వేధిస్తున్నట్లు స్కూల్ ఛైర్మన్ పంతకాని చంద్రకళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ బూతు మాటలు తిట్టిన ఉపాధ్యాయునిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎంసీ ఛైర్మన్ దంపతులు విజ్ఞప్తి చేశారు. కాగా ఉపాధ్యాయుని బూతు పురాణంపై కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



**-బిజేపి మండల అధ్యక్షుడు పలిఉమరి సంపత్ -ఐదు మండలాల కబడ్డీ టోర్నీ ప్రారంభం**

**మహాముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని నల్లగుంట మీనాజీపేటలో అనసూయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం, మల్హార్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల కబడ్డీ టోర్నీని బిజేపి మండల అధ్యక్షులు పిలుమరి సంపత్ హాజరై ప్రారంభించారు. క్రీడలు ప్రారంభం ముందే క్రీడాకారులు, మేనేజ్‌మెంట్, పిఈటీలు అందరూ కలిసి ఛత్రపతి శివాజీని స్మరించకుంటూ జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిజేపి పలిమెల మండల అధ్యక్షుడు కోయాల్కర్ నిరంజన్, బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బండ శ్రీకాంత్ పటేల్, బొబ్బిలి శ్రీకాంత్, గొడిశెల ప్రశాంత్, మంకూర్తి రాజేందర్, దాసరి కిషోర్, మంకుర్తి సురేష్, స్తంభంపల్లి(పిపి) బూత్ అధ్యక్షుడు పసుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చు

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**కాటారం, జనవరి 25, ప్రభాతవార్త**

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య మాట్లాడారు. నూతన వ్యవసాయ పద్ధతులను



పాటిస్తూ, ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ..నీటి సౌకర్యం ఉన్న రైతు ఫామ్ ఆయిల్ సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్, ఉద్యానవన అధికారి రమేష్ ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక వివరాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ కుడుదుల రాజబాబు, మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ, ఏఈఓలు సరిత, రాజన్న, దివ్యజ్యోతి, దీపక్, శరత్, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్లు బొక్కల పోచిరెడ్డి, వేముల సమ్మయ్య, సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఈఓ రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## ఓవర్ స్పీడ్‌తో బొగ్గు లారీలు ఢీ..

**మల్హార్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ నుండి టియస్ జెన్‌కో చెల్పూర్‌కు బొగ్గును సరఫరా చేస్తున్న టియస్25టి6984 అనే నంబర్ గల బొగ్గు టిప్పర్ మల్లారం చెరువు సమీపంలో ఓవర్ స్పీడ్‌తో ఓవర్‌టేక్ చేస్తూ ముందు ఉన్న టియస్25టి2567 అనే టిప్పర్‌ను వేగంగా ఢీకొట్టింది. దీంతో డ్రైవర్‌తో పాటు క్లీనర్‌కు స్వల్పంగా గాయపడినట్లుగా స్థానికులు తెలిపారు. నిత్యం బొగ్గు రవాణా చేస్తున్న లారీలు పరిధికి మించి వేగంగా వెళ్లడంతో మండలంలో ఎక్కడో ఓచోట న్తియం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓవర్ స్పీడ్‌తో వెళుతున్న బొగ్గు లారీల వేగం నియంత్రణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కాటారం, జనవరి 25, ప్రభాతవార్త**

తెలంగాణ మోడల్ స్కూల్ గంగారంలో 2023-24 సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి 100సీట్లు, 7వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశాలకు మిగిలిన సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ బానోత్ మధు బుధవారం తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది ఫిబ్రవరి 15వరకు ఉందని తెలిపారు. కావున ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో సంప్రదించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవజ్ఞులై ఉపాధ్యాయులచే 10సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న గంగారం మోడల్ స్కూల్ ఇంగ్లీష్ మీడియంలో ఉచిత భోదనను ఉపయోగించుకోవాలని కోరారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది...

**-ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్**

**మహాముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త**

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత ్సవాన్ని పురస్కరించుకొని ములుగు పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్లయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. 85సంవత్సరాలు నిండిన ఐదుగురు ఓటర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనం తరం గ్రామ ప్రజలతో ఓటు హక్కు గురించి ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పాలకవర్గంతో సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులను గుర్తించి తీర్మాణానికి ఆమోదించినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో ఉపసర్పంచ్ మీన, వార్డు సభ్యులు సువర్ణ, వీరస్వామి, కె.సమ్మయ్య, జి.శ్రీనివాస్, రాజయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, మహిళ సంఘం అధ్యక్షురాలు, సిఏ, సింగిల్‌విండో డైరెక్టర్, పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులుగా ఎంపికైన అధికారులు

**కాటారం, జనవరి 25, ప్రభాతవార్త**

ఉత్తమ సేవలందించినందుకు గాను ఉత్తమ అధికారులుగా 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాటారం మండలం నుండి ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ-2 దాసరి సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ ఎం.రవీందర్, ఎంపిడిఓ కార్యాలయ సీనీయర్ అసిస్టెంట్ ఆర్.విద్యానాథ్, ధన్వాడ పంచాయతీ కార్యదర్శి ఈ.ఉమాదేవి, కంప్యూటర్ ఆపరేటర్లు భరత్, బాలయ్యలు ఎంపికైన వారిలో ఉన్నారు.




## ఔట్‌లైట్స్ పెట్టి చెరువులు కుంటలు నింపే కార్యక్రమం చేయాలి

**-అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**మహాముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త**



దేవాదుల పైప్‌లైన్ ద్వారా మహాముత్తారం మండలంలోని సింగారం, స్థంభంపల్లి, రేగుల గూడెం, బోర్లగూడెం, ప్రేమ్‌నగర్ పెగడపల్లి గ్రామాలలో కుంటలను చెరువులను నింపి గ్రామాల రైతులకు నీరందించాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. ఈసందర్భంగా దేవాదుల ఎత్తిపోతల పథకం పోచంపల్లి వద్ద అధికారులతో రివ్యూ నిర్వహించారు. ప్రస్తుతం రన్ అవుతున్న పోచంపల్లి పైప్‌లైన్ డమ్మీ ద్వారా బోర్లగూడెం, ప్రేమ్‌నగర్, పెగడపల్లి గ్రామాల చెరువులకు నీరందుతుందని వీటిని ప్రతి సంవత్సరం అందేలా రెగ్యూలర్ చేయాలని శ్రీధర్‌బాబు అధికారులను కోరారు. దేవాదుల పైప్‌లైన్ వెంబడి కింది గ్రామాల రైతులకు ఇబ్బంది కాకుండా నీటిని అధికారుల అనుమతి లేకుండా పైప్‌లైన్‌లలోని నీటిని విడుదల చేయవద్దని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సూచించారు. వారితో పాటు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈ ప్రసాద్, ఏఈ విద్యాసాగర్, మహాముత్తారం జెడ్పీటీసీ, ఎంపిపి, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాటారం సబ్ పోస్టాఫీస్‌లో ఆర్‌పిఎల్ఐపై అవగాహన

**కాటారం, జనవరి 25, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ వద్ద ఏబిపియంలతో కలిసి పిఎల్ఐ/ఆర్‌పిఎల్ఐ అవగాహన సదస్సును నిర్వహించినట్లు బుధవారం తెలిపారు. మంథని సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆరల్ ఇండియాలో అత్యధిక బ్రాంచీలను కలిగి ఉన్న సంస్థ పోస్టాఫీస్ అని అన్నారు. ప్రస్తుతం ఇందులో స్కీంలు చాలా బాగున్నాయని తెలిపారు. ఆర్‌డి, ఎస్‌బి, ఎస్ఎస్ఏ, ఆర్‌పిఎల్ఐ/పిఎల్ఐ, ఎన్ఎస్‌సి, కేవిపి అండ్ ఎస్‌సిఎస్ఎస్ స్కీమ్స్ అధిక వడ్డీరేట్లతో అందిస్తున్నామని తెలిపారు. సంవత్సరంకు రూ.399తో రూ.10లక్షల ప్రమాద భీమా, ఏఈపిఎస్ ద్వారా ఇతర బ్యాంకులలో ఉన్న రైతుబంధు, ఆసరా డబ్బులు కూడా తీసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌పిఎం రజిన్ కుమార్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**-బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మల్హార్‌రావు, జనవరి 25, ప్రభాతవార్త**



యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో అనసూయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఐటిసెల్ కన్వీనర్ భీమరావు సంపత్, బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు మల్కా మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి దేనవేన దేవేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నిషాన్, నాయకులు ప్రశాంత్, జీషాన్, క్రీడాకారులు బండి రణధీర్, బొబ్బిలి రాము, అభినవ్, మిన్ను తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సీపీఎం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం పోరాటం



**భూపాలపల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం సీపీఎం ఆధ్వర్యంలో పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని జిల్లా కార్యదర్శి బందు సాయిలు వెల్లడించారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం సర్వే నెంబర్ 283, 284, 285 లలో గల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద మధ్య తరగతి కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసిఆర్ పట్టణంలో నిర్మాణం చేసిన భవనాలను ఎందుకు కేటాయించటం లేదని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ భూములను పేద వారికి నివేశన స్థలాల కింద కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంపేటి రాజయ్య, చెన్నూరి రమేష్, పోలం రాజేందర్, దామెర కిరణ్, సకినాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## -ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

## -సిఆర్ పల్లిలో కంటి వెలుగు ప్రారంభం



**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త**

సర్వేంద్రియాలలో నయనం(కన్ను) ప్రధానమైందని, కండ్లను నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని చింతకుంట రామయ్యపల్లిలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ..దృష్టిలోపాన్ని నివారించేదుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. దగ్గరి చూపు, దూరపు చూపు లోపాలను కంటి వెలుగు ద్వారా నయం చేసుకోవచ్చని సూచించారు. కంటి పొరలు ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వమే ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కళ్లను కాపాడుకోవాలని కోరారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ, ఎంపిపి దావు వినోద్-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, తహశీల్దార్ సమ్మయ్య, ఎంపిఓ రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్ రావు, మేరుగు సంపత్, నాయకులు పాండ్రాల వీరస్వామి, చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, బుర్ర శ్రీధర్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీ నాయకపోడు సంస్కృతి సంప్రదాయల నడుమ గట్టమ్మ ఎదురు పిల్ల పండుగ

## -ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్

**ములుగు రూరల్, ప్రభాతవార్త:**

బుధవారం రోజున ఆదివాసీ నాయకపోడ్ ములుగు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో గట్టమ్మ ఎదురు పిల్ల పండుగ ఆదివాసీ నాయకపోడ్ ఆచార సంస్కృతి, సంప్రదాయాల, ప్రకారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులుగా తాతల తరాల నుండి నేటి వరకు పూజలు నిర్వహిస్తూ నిత్యం అమ్మవారి సేవలో 24 గంటలు రాత్రి పగలు అమ్మవారి సన్నిధిలో సేవ చేస్తున్నాము అని అన్నారు. ములుగు గట్టమ్మ దేవాలయంపై ఆధారపడి ఆదివాసీ నాయకపోడు పూజారులవి 100 కుటుంబాలు జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని, ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాలను మా యొక్క హక్కులను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో త్రొక్కుతుందని ఆదివాసీ హక్కుల కోసం పోరాడితే ఆ పోరాటాన్ని కాలరాసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని గతంలో ఎన్నడులేని విధంగా ఆదివాసీ నాయకుడు గట్టమ్మ పూజారులపై కొంతమంది రాజకీయ నాయకులు, అధికారులకు ఒత్తిడి చేయించి ఆదివాసీ నాయక్‌పోడ్ పూజారులకు రావలసిన హక్కులను రాకుండా చేస్తుందని అన్నారు. రాబోయే రోజులలో ములుగు జిల్లా ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వానికి సరైన బుద్ధి చెబుతామని మా హక్కులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలేగాని స్వార్థపు రాజకీయాల కోసం ఆదివాసులను రోడ్డు మీద పారేస్తుందన్నారు. మా హక్కులను పట్టించుకునే అధికారులే లేకపోయారన్నారు. ఆదివాసీ నాయకపోడుల గట్టమ్మ పూజారుల ఎదురు పిల్ల పండుగ ఆదివాసీ నాయకపోడుల ఆచార సంస్కృతి సంప్రదాయాల డప్పు వాయిద్యాలతో, సన్నాయి మేళాలతో ఆదివాసీ నాయకుడు కులదైవమైన లక్ష్మీ దేవర్లతో ఆటపాట ముత్యాలతో అంగరంగ వైభవంగా దాదాపుగా 500 మంది నాయకపోడ్ కులస్తలందరు ఈ పండుగలో పాల్గొన్నారు. ఘట్టమ్మ ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి ఆదివాసీ నాయక పోడుగట్టమ్మ పూజారులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త లక్ష్మయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బీరవ్, పొదు దెబ్బ జాతీయ నాయకులు తప్ప సుధాకర్, ఆదివాసీ నాయకపోడు రాష్ట్ర మహిళా కార్యదర్శి గంట భాగ్యలక్ష్మి, గట్టమ్మ ప్రధాన పూజలు అరిగెల సమ్మయ్య, కొత్త రాజేష్, కొత్త రాజకుమార్, నరేష్, ప్రశాంత్, ఆచ్చ సాంబయ్య, ఆకుల రఘు, కొత్త రవి, ముందపు అర్జయ్య, కొత్త నీలయ్య, ముట్లపల్లి చంద్రయ్య, కొత్త నీలమ్మ, చిర్రా లక్ష్మీ, చిర్రసభద్ర, కొత్త నిర్మల, అరిగిన చంద్రకళ, అరిగెల అనెత్, కొత్త మంజుల, మండవు రమేష్, కొత్త రమేష్, చిర్రా మూతేష్, మన్నవు నరేష్, చిర్రా రాజేందర్, చిరుత మహేందర్, చిర్రా మహేష్, చిర్రా సంతోష్, అరిగెల బాను చందర్ తదితరులు 500కు పైగా ఆదివాసీ నాయకపోడ్ గట్టమ్మ పూజారులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్న బాలక్రిష్ణారెడ్డి

## మల్లూరు క్షేత్రం ఎంతో మహిమానిత్యం

**మంగపేట జనవరి25, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని పవిత్ర పుణ్య క్షేత్రం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయాన్ని బుధవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సంగ్రామ యాత్ర సహాయ ప్రముఖ్ జిట్టా బాలక్రిష్ణారెడ్డి దర్శించుకున్నారు. మల్లూరు గుడి ఎంతో పవిత్రమైన పుణ్య స్థలమని, ఎంతో మహిమ గల క్షేత్రమని ఆయన అన్నారు. అయనకు పూజారులు ఆలయ సాంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికా రు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజారులు ఆయనకు స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయన వెంట ఇప్పాలపెల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఈ ఏడాది ఉత్తమ కార్మికులు వీరే

**భూపాలపల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఈ ఏడాది కోసం ఉత్తమ కార్మికులను ఎంపిక చేయటం జరిగిందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు. 2022=23 సంవత్సరంకు గాను భూపాలపల్లి ఏరియాలోని ప్రతి గని నుండి ఇద్దరు కార్మికులను ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయటం జరిగిందని, అదే విధంగా బెస్ట్ సింగరేణియన్, బెస్ట్ ఆఫీసర్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ కార్మికులను గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఘనంగా శాలువాతో సత్కరించి బహుమతిని ప్రధానం చేయటం జరుగుతుందని, బెస్ట్ సింగరేణియన్, బెస్ట్ ఆఫీసర్‌గా ఎంపికైన వారిని కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్‌లో సన్మానం చేయటం జరుగుతుందని వెల్లడించారు. కేటికే 1వ గని నుండి గడిపే చక్రపాణి, బంగారు కుమారస్వామి, కేటికే 5లో అంకం శ్రీనివాస్, సిహెచ్ రమేష్‌రెడ్డి, కేటికే 6లో తోడే రాజన్న, కాగితపు సుమన్, కేటికే ఓసీపీ 02 పిల్లల కుమారస్వామి, అల్లి చేరాలు, కేటికే ఓసీపీ 03లో పొన్నం గోపాల్, వంజాల కనకయ్య, బెస్ట్ సింగరేణియన్‌గా కేటికే 8 ఇంక్లయిన్ డి భాస్కర్, ఉత్తమ అధికారిగా కేటికే 1వ గని డివైఎస్ఈ సిహెచ్ ప్రవీణ్‌కుమార్ ఎంపికయినట్లు వెల్లడించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధం

## -ఎంపిడిఓ జి.సురేందర్ గౌడ్

**రేగొండ, జనవరి 25, ప్రభాతవార్త**



జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం రేగొండ మండలంలోని కోడవటంచ గ్రామంలో ఎంపిడిఓ సురేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలక ఆయుధమన్నారు. పాఠశాల సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పబ్బా శ్రీనివాస్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ మధు, రమేష్, రాజు, పాఠశాల సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు కల్పన, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిక వారిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## -జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్

**రేగొండ, జనవరి 25, ప్రభాతవార్త**



లక్సెట్టిపేట మండలం జెండా వెంకటాపూర్‌కు చెందిన నరేష్‌లపై అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన రాజస్థానీయులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. దాడికి ప్లాపడిన వ్యక్తులను తీవ్రంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం తరపున కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఏఒక్క పెరిక కులస్థుడిపైన దాడికి, అణచివేతకు గురైన సహించబోమని వారికి తగు రీతిలో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అదేవిధంగా బాధితులకు సంఘీభావం తెలుపుతూ వారికి పెరిక సంఘం తరపున అండదండలు ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో పెరిక సంఘం జిలనఅల నాయకులు మైదం రవి, నాండ్రే తిరుపతి, శ్రీరాము రాజు, అక్కల రమేష్, మైదం రాంబాబు, ఎంపిటీసీ సందేల స్వప్న-రాంబాబు తదితరులు ఉన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 25, ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యం గల భారతదేశంలో ప్రతి ఒక్కరు మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల నందు జాతీయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించడంతో పాటు భారత ప్రజాస్వామ్య ఎన్నికల విధానం ఓటుహక్కు దాని ప్రాధాన్యత 18 సం॥లు నిండినవారు ఓటుహక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తమరి ఓటుహక్కుతో సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకూడదని కుటుంబ సభ్యులను సైతం చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒద్దుల జయమ్మ, నాగేష్, రోటరీ క్లబ్ కార్యదర్శి మైపాల్ రెడ్డి, నాళ్ల నర్సింహారావు, రమేష్, నాళ్ల వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది



*మహబూబాబాద్ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:*

సమాజంలో ఓటు హక్కు కల్గి ఉన్న ప్రతిఒక్కరూ నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అమనగల్, బలరాం తండా, గ్రామాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటి అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సం॥లు నిండిన ప్రతి యువతీ యువకులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థులలో ప్రజలకు సేవ చేసేవారిని గుర్తించి ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, గ్రామస్తులు రాయల సుధీర్, పూజారి వెంకన్న, పంచాయితీ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు ఓ వజ్రాయుధం లాంటిది



*మరిపెడ, జనవరి 25, ప్రభాతవార్త:*

ఓటు అనేది మనిషికి ఒక వజ్రాయుధం లాంటిదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను శాలువలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సం॥లు నిండిన ప్రతి పౌరుడు ఓటు కొరకు ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు ద్వారా తమకు నచ్చిన, ప్రజా సేవ చేసే నాయకున్ని ఎన్నుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్, డిటి. నంద, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



*నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త*

13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బుదవారం ఓటరు నమోదు వినియోగంపై ఓటు హక్కుపై స్థానిక తహసీల్దార్ దూలం మంజుల అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

***దుగ్గొండిలో...***

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒటరు ఓటు ఓటు హక్కును



సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో నేషనల్ ఓటర్‌డే సందర్భంగా విద్యార్థులు ప్రధాన రహదారిగుండా ర్యాలీ నిర్వహించి మానవహారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఓటర్స్‌ను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు లీస్టులో తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలన్నారు. వికలాంగులకు, వృద్దులకు పోలింగ్ సమయంలో తగు సేవలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటు హక్కు ఒక్క ఆయుదం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎంఎ అజీజ్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, పిఇటి ఐలయ్య, హెచ్ఇవో సాంబయ్య, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ రాజు, వీఆర్ఏ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ఓటరు దినోత్సవం



*కురవి, జనవరి 25, ప్రభాతవార్త:*

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు తహశీల్దారు ఇమ్మాన్యుయల్ బుధవారం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 60 సం॥లు నిండిన రంగయ్య అనే ఓటరుకు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా త్రికరణ శుద్ధితో ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవితా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గిరిజ, ఉపాధ్యాయులు స్వర్ణ, ఎండి వహిద, బిఎల్‌వో అరుణ, నర్సయ్య, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేళ అడుగడుగునా తనిఖీలు



*మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ అధికారి శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా బుధవారం రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, నెహ్రూసెంటర్, మదర్‌థెరిస్సా సెంటర్ ప్రాంతాలలో బాంబ్ స్క్వాడ్ బృందం అడుగడుగునా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సయ్య, పోలీస్ సిబ్బంది అంజయ్య, రామయ్య, మహేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వీడియో కాన్ఫరెన్సులో ఎస్పీ శరత్ చంద్రపవార్**

రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించగా జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో పాటు అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీలు సదయ్య, రఘు, రమణబాబు, డిపివో అధికారులు జయరాం, మహ్మద్, సిఐలు రవిరాజ్, బాలాజి, వరప్రసాద్, ఆర్ఐలు నర్సయ్య, లాలు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తరామదాసు కీర్తనల నగర సంకీర్తన

*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*

భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి నందు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, భక్తరామదాసు భక్తులు, అభిమానులు, సంగీత కళాకారులు, విద్యార్దులు నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. భక్తరామదాసు చిత్రపటం చేత పట్టుకుని వారందరూ గ్రామ వీధులలో తిరుగుతూ రామదాసు కీర్తనలు ఆలపిస్తూ నగర సంకీర్తన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, శీలం వెంకటలక్ష్మి, భద్రాద్రి దేవస్దానం సూపరిండెంట్ సాయిబాబా, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రిరమేష్, విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, హరి శ్రీనివాసరావు, దేవులపల్లి సుధాకరరావు, నంచర్ల దేవివరప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, ఒరుగంటి నారాయణరావు, కనపర్తి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కొత్తా జనార్ధనరావు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, సామాల కోటేశ్వరరావు,

# సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*దంతాలపల్లి, జనవరి 25, ప్రభాతవార్త*



అంధత్వ రహిత సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని రేపోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సందర్శించి కంటిపరీక్షల విధానాన్ని పరిశీలించారు. అలాగే కంటి పరీక్షలకు వస్తున్న వారికి కనీస వసతులు కల్పించి వారి పేర్లను నమోదు చేయాలని దూరదృష్టి, దగ్గర దృష్టికి గల తేడాలను కనిపెట్టి అందుకనుగుణంగా కళ్లజోళ్లను అందిచాలన్నారు. కంటి చూపుతో బాధపడు తున్నవారికి సరైన అవగా హన కల్పించి వైద్యులు ప్రత్యేక చొరవ చూపాల న్నారు. అలాగే రేపోని గ్రామంలోని ఉన్నత పాఠశా లలో ప్రధా నోపాధ్యా యునిపై విద్యార్థుల సంఖ్య పెరగకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో నిధులను ఎందుకు సద్వి నియోగం చేసుకోవటం లేదని సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. కంటి వెలుగు ప్రచారాన్ని పూర్తి స్థాయిలో చేపట్టకపోవడానికి పూర్తి కారణాలను అడిగి తెలుసు కున్నారు. కంటి చూపు మంద గిస్తున్న వారికి సత్వ రమే కళ్లజోళ్లను అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ఉపవైద్యాధికారి గుండాల మురళీధర్, ఆర్అండ్‌బి ఈఈ తనేశ్వర్, ఎంపీపి వోలాద్రి ఉమ, ఆర్డీవో ఎల్. రమేష్, వైద్యాధికారులు స్పందన, బాలాజి, తహశీల్దారు శివాని, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచులు సుస్మిత, ప్రతిభ, ఎంపీటీసిలు పద్మ, యాకయ్య, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బిఎల్ఓకు ప్రశంస పత్రం

*నెల్లికుదురు, జనవరి 25, ప్రభాతవార్త*



మండలంలోని మేచరాజుపెల్లి గ్రామపంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న దుబార్ల సాయిలు ఉత్తమ బిఎల్ఓగా ఎంపికైయ్యారు. కాగ బుధవారం జాతీయ ఓటర్ దినోత్సవంను పురష్కరించుకుని జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాను కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తీసుకోవడం అనందంగా ఉందన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవంగా సందర్భంగా ర్యాలీ

*ఏటూరునాగారం ప్రభాతవార్త:*



రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును మనం సద్వినియోగం చేసుకోవాలని ఓటు అనేది ఒక వజ్రాయుధం అని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని జెడ్పి కోఆప్షన్ వలీయబి సలీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో స్థానిక సర్పంచ్, ఎంపీడీవో, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

*నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త*

13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బుదవారం ఓటరు నమోదు వినియోగంపై ఓటు హక్కుపై స్థానిక తహసీల్దార్ దూలం మంజుల అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం



*చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త*

మండలంలోని కోనాపురం గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పైస శ్రీనివాస్, శ్రీలత దంపతుల కుమార్తె వివాహ వేడుకలు బుదవారం జరిగాయి. ఈ మేరకు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మొగిళి వెంకటరెడ్డి, మంద యాకయ్యగౌడ్, మంచాల సదయ్య, అమిరోద్దిన్, సిద్దెన రమేష్, తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, ఉపసర్పంచ్ నర్సింహరాములు, ఆవుల రాములు, ఎడ్ల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గులాబీ నేతలు

*ఏటూరునాగారం, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పి చైర్మన్ కుసుమ జగదీశ్వర్ చొరవతో మంజూరైన చెక్కులను వారి ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన యగ్గడి ప్రశాంత్‌కి రూ.60 చెక్కును రొయ్యూరు గ్రామానికి చెందిన గడ్డం తిరుపతి భర్త ముత్తయ్యకి రూ.28,500 సీఎం ఆర్ఎఫ్ చెక్కులను బాధితుల కుటుంబాలకు బిఆర్ఎస్ ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల పేద ప్రజలకు భరోసా అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలక కొనసాగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు ఎండి. వలియాబీ, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర సప్పిడి రామ నరసయ్య, కుమ్మరి స్వప్న, అనుబంధ సంఘాల అధ్యక్షులు వావిలాల రాంబాబు, పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*నర్సింహులపేట, జనవరి 25, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దనాగారం స్జేజీ పరిధిలోని శ్రీవిజ్ఞాన్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవంను నిర్వంహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులకు తోటి విద్యార్థులకు భోదించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా బార్గవి, డిఈఓగా రేణుక నిర్వహించిన కార్యక్రమాలు అకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థిఉపాధ్యాయులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాన్‌డెంట్ రమేష్, ప్రన్సిపాల్ బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శక్తివంతమైన ఆయుదం ఓటు హాక్కు

*నెల్లికుదురు/నర్సింహులపేట, జనవరి 25, ప్రభాతవార్త*



రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి కల్పించిన ఓటు హాక్కు ఎంతో శక్తివంతమైనదని నెల్లికుదురు తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, తహశీల్దార్ వివేక్‌లు వేర్వేరుగా అయా మండలాల్లో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవంను పురష్కరించుకుని పిలుపునిచ్చారు. అనంతరం ఓటు హక్కుపై నెల్లికుదురులో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిం చగా, నర్సింహు లపేటలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహాణ కల్పి ంచి, సీనియర్ ఓటర్ వేముల నర్సింహారెడ్డిని శాలువాతో సన్మా నించారు. ఈ కార్య క్రమాల్లో అయా మండలాల ఎంపిడిఓలు శేషాద్రీ, సత్యనారాయణ రెడ్డి, ఎంపిఓలు పార్దసారధి, సోంమ్లా నాయక్‌లతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎంపిడివోగా భారతి

*చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త*

చెన్నారావుపేట నూతన ఎంపిడివోగా భారతి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఎంపిడివో పనిచేసిన లలిత సస్పెన్షన్‌కు గురికావడంతో ఇన్‌చార్జి ఎంపివో ప్రకాష్ ఎంపిడివోగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్లా జిల్లా వీరన్నపల్లి మండలంలో ఎంపిడివోగా పనిచేసిన భారతి బదిలీపై చెన్నారావుపేటకు వచ్చారు. ఈ మేరకు బుధవారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివోను ఇన్‌చార్జి ఎంపివో ప్రకాష్, సూపరిండెంట్ దయాకర్, ఏపివో అరుణ, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ రజితతో పాటు ఉపాధిహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిశారు.



# స్వచ్ఛతపై స్పష్ట లేదా..?



### -మురుగు నీటి కాల్వ శుభ్రతపై శీతకన్ను లేదా..?

ఏటూరునాగారం ప్రభాతవార్త: ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన హాస్టల్ నుంచి సైడ్ కాల్వలోకి బయటకు మురుగు నీరు పారుతున్నదని దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. చుట్టూ ప్రక్కల ఉన్న వారు గత కొన్ని రోజులుగా దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హాస్టల్ పక్కన ఉన్న నివాస గృహాలలోకి పోతుందని అన్నారు. పంచాయతీ అధికారుల, సిబ్బంది వెంటనే శుభ్రం చేసి ఒక పైపు ద్వారా మురికి నీరును పంపించాలని అన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న విషయంపై అధికారులు చిత్తశుద్ధితో స్పందించి మురుగునీటి కాలువను శుభ్రం చేయాలని స్థానికులు కోరుకుంటున్నారని అన్నారు. అలాగే శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు మురుగునీటి పారుదల వ్యవస్థకు లైన్ వేయాలని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సకాలంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కరెంట్ కోతలు నివారించాలి

### -అకారణ కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్న రైతులు



ములుగు జిల్లా ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సు కొరకు అనేక పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు త్రిఫేజ్ విద్యుత్ వ్యవసాయానికి అందుబాటులో ఉండేలా ఇప్పటివరకు చర్యలు తీసుకుంటూ అధికారులు ఆ దిశగా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కానీ గడిచిన కొంతకాలంగా 12 గంటల విద్యుత్ సరఫరా చేస్తూ ఉండటంతో రైతులు కొంత ఇబ్బందులకు గురి అవుతున్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందాన గడచిన మూడు, నాలుగు రోజుల నుండి గతంలో ఇచ్చే 12 గంటల విద్యుత్ సరఫరాలో కూడా ఒక సమయం సందర్భం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరెంటు కోతలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వెంటనే నివారించాలని, రూ.లక్షల పెట్టుబడి పెట్టిన మిర్చి తోటలు నీరందక ఎండిపోతున్నాయని, సన్న చిన్నకారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడచిన కొద్దిరోజులుగా విద్యుత్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని సంకట స్థితిలో రాత్రిపూట రైతులు మోటార్ దగ్గర పడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటున్నారు. దిక్కు తోచని స్థితిలో ఉన్న తమ పరిస్థితిని పట్టించుకునే నాధుడు కరువయ్యారని వాపోతున్నారు. ఇప్పటికైనా పగటి పూట 12 గంటల నిరంతరంగా విద్యుత్ సరఫరాను చేయాలని లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మల్సూర్‌నాయక్ వారిని చరవాణిలో సంప్రదించి అకారణ కరెంటు కోతలపై వివరణ కోరగా గత కొద్ది రోజులుగా అకారణ కరెంటు కోతలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంటున్నాయని, పవర్ జనరేషన్లో తలెత్తిన కొన్ని సాంకేతిక సమస్యల వల్ల గడిచిన కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్న మాట వాస్తవమేనని, రాబోయే నాలుగైదు రోజులలో పవర్ జనరేషన్లో తలెత్తిన సమస్యలను అధిగమించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# సదరం స్లాట్ బుకింగ్ పేరుతో మోసం

### డబ్బులు వసూలు చేసుకొని ఉడాయించిన ఘనులు

గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే లబ్ధి కొరకు ఆశపడే వారి బలహీనతలను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని తమ జేబులు నింపుకునే ప్రయత్నం చేస్తున్న కేటుగాళ్ల మోసం బహిర్గతమైన సంఘటన గూడూరు మండలంలో జరిగింది. దివ్యాంగులకు ఆసరా పెన్షన్ కోసం అందజేయాల్సిన సదరం సర్టిఫికెట్ల జారీకి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ పేరుతో పలువురి వద్ద డబ్బులు వసూలు చేసుకొని ఉడాయించిన ఘనుడి నిర్వాకం ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ సంఘటన మండలంలోని పొనుగోడు పరిసర గ్రామాల్లో చోటు చేసుకుంది. సదరు వ్యక్తి మోసాన్ని పసిగట్టిన పలువురు పోలీసుల దృష్టికి తీసుకుపోగా ఆ విశయం తెలుసుకొన్న ఆ ముఠా కాలుకు బుద్ది చెప్పింది. వివరాలిలా ఉన్నాయి. దివ్యాంగులకు ఇచ్చే ఆసరా పెన్షన్ కోసం అర్హత పొందడానికి సదరం సర్టిఫికెట్లను అందజేయాల్సి ఉంటుంది. అయితే సదరం క్యాంపులకు హాజరు కావడానికి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకొని క్యాంపులకు హాజరై ఈ ధృవీకరణ పత్రాలు పొందాల్సి ఉంటుంది. కాగా ఈ అవకాశాన్ని అదనుగా చేసుకొని కొంతమంది తమ జేబులు నింపుకునే ప్రయత్నం చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. తాము సదరం సర్టిఫికెట్లు పొందేందుకు అవసరమైన స్లాట్ బుక్ చేయిస్తామని నమ్మబలికిన కొందరు అందుకొరకు ఆశావహుల నుండి డబ్బులు దండుకొని ఉడాయించిన సంఘటన పొనుగోడు గ్రామంలో జరిగింది. ఈనెల 24న గ్రామానికి చేరుకున్న ముగ్గురు వ్యక్తులు తాము సదరంకు స్లాట్ బుక్ చేయిస్తామని గ్రామంలో మైకుల ద్వారా అనౌన్స్ చేయడంతో పెన్షన్ కొరకు ధరఖాస్తు చేసుకోవాలనుకున్నవారు స్లాట్ బుక్ చేయించాలని వీరిని ఆశ్రయించిన క్రమంలో వారి నుండి రూ.150 మొదలు రూ.300 వరకు వసూలు చేసినట్లు సమాచారం. ఈ తంతును గమనించి స్థానికులు కొందరు సదరు వ్యక్తులను నిలదీయడంతో తాము అధికారుల ఆదేశాల మేరకు ఈ తంతు నిర్వహిస్తున్నామని సమాధానం చెప్పినట్లు తెలిసింది. ముగ్గురు వ్యక్తుల్లో ఒకరి ఐడి కార్డును స్థానికులు ఫోటో కూడా తీసుకున్నట్లు తెలిసింది. దీని ప్రకారం సదరు వ్యక్తి గిర్నిబావికి చెందిన ఓ ఆర్ఎంపి డాక్టర్‌గా గుర్తించారు. ఈ వ్యవహారం కాస్తా బుధవారం రాత్రి బయటకు పొక్కడంతో పోలీసులు కూడా దీనిపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లక్ష్యానికి దూరంగా పల్లె ప్రకృతి వనాలు

### -డిపిఓ మండల ప్రత్యేక అధికారిగా ఉన్న ఫలితం శూన్యం -ఫోటోలకు ఫోజులతోనే సరిపెడుతున్న అధికారి -మండలంలో పంచాయతీ అధికారి ఉన్నట్టా లేనట్లా..?

కన్నాయిగూడెం ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లెలు, పట్టణాలు పచ్చదనంతో కలకలలాడాలనే లక్ష్యంతో పల్లె ప్రకృతి వనాల నిర్మాణానికి నాంది పలుకుతూ అంతరించి పోతున్న అడవులకు నిలయంగా, గ్రామాలలో పచ్చదనం వెల్లివిరియాలనే లక్ష్యంతో, గ్రామస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం నడుమ ఉండాలనే ఒక గొప్ప మహత్తర లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీకి రూ.లక్ష ఖర్చుతో సుందరమైన పల్లె ప్రకృతి వనాల నిర్మాణానికి అంకురార్పణ చేశారు. కానీ అందుకు విరుద్ధంగా కన్నాయిగూడెం మండలంలోని ఏ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం




చూసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యానికి చేరువగాలేదు. ఏ పల్లె ప్రకృతి వనం చూసిన వికృత రూపు సంతరించి మండల పంచాయతీ అధికారి, స్థానిక సర్పంచులు, కార్యదర్శుల పనితనానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ పరిస్థితికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో కొసమెరుపు ఏమిటంటే జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య కన్నాయిగూడెం మండలానికి ప్రత్యేక అధికారిగా ఉన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా నిత్యం అనేక గ్రామపంచాయతీలలో పచ్చదనం పెంపొందించే దిశగా ఫోటోలకు ఫోజులు ఇచ్చే అధికారులకి కన్నాయిగూడెం మండలంలోని పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్యకి చిత్తశుద్ధి లేదా అని పర్యావరణ ప్రేమికులు, గ్రామస్తులు జిల్లా పంచాయతీ అధికారి తీరును ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య తక్షణమే స్పందించి రూ.లక్ష నిధులతో నిర్మాణం చేపట్టిన పల్లె ప్రకృతి వనాలకు మహర్దశ చేకూరేల చర్యలు తీసుకోవాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.





## గూడూరులో ఓటరు దినోత్సవ సందడి



గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో అధికారులు సందడి చేసారు. ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను శాలువాలతో సత్కరించారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు విలువ గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, ఎస్ఐ సతీష్, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి రాధిక, ఎంఆర్ఐ మల్లయ్య, సూరయ్య, బిఎల్ఓలు జుంకీలాల్, మమత, లావణ్య, కళాశాల అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సిల్లో వైద్యులను భర్తీ చేయాలి



గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త: జిల్లాలోని గూడూరు, గార్ల సిహెచ్‌సిల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సిహెచ్‌సిల్లో వైద్యుల పూర్తి శాతం లేకపోవడం వల్ల రోగులు ఇబ్బందులకు గురి కావాల్సివస్తున్న దన్నారు. అత్యవసర చికిత్సల కోసం వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు. వైద్యుల నియామకంలో చోటు చేసుకుంటున్న కాలయాపన కారణంగా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారిపోయిందన్నారు. ఖాళీగా ఉన్న అన్ని విభాగాల్లో శాశ్వత ప్రాతిపదికన వైద్యులను నియమించాలని తమ వినతిపత్రం ద్వారా కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సురేందర్ తెలిపారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారంచూపుతామని హామీ ఇచ్చారన్నారు. ఇబ్బందులను తొలిగించకుంటే దశలవారీగా ఆందోళనలు చేపడతామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆ పార్టీ నాయకులు కందుకూరి భారత్, కట్టమూరు రంజిత్‌రెడ్డి, దినేష్‌కుమార్, రవి ఉన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

కాటారం, జనవరి 25, ప్రభాతవార్త: కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్కాకుల జీవాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం అనంతరం తహశీల్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ బానోత్ భాస్కర్, గిర్దావర్ వెంకన్న, ధరణి ఆపరేటర్ శ్రీకాంత్, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం




గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త: గూడూరు 108 వాహనం డ్రైవర్‌గా పని చేస్తూ అకాల మరణం చెందిన అర్జం తిరుపతి కుటుంబానికి ఇఎంఆర్ఐ సంస్థ నుండి విడుదలైన బీమా చెక్కును బుధవారం ఆ సంస్థ అధికారులు అందజేసారు. ఇఎంఆర్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీమా మొత్తం రూ.5 లక్షలకు చెందిన చెక్కును డ్రైవర్ తిరుపతి భార్య స్వప్నకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, డిఎంహెచ్ఓ సాంబశివరావు, జిల్లా ఎక్స్‌గ్యూటివ్ వద్ది హరీష్‌తో పాటు పలువురు 108 సిబ్బంది పాల్గొన్నారు.

# పండగొచ్చే... మండ మెలిగే...

## సిద్దమవుతున్న చింతలగట్టు... ఫిబ్రవరి 1 నుండి మినీ జాతర

**గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త** మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క-సారాలమ్మ జాతర ప్రాంగణం మినీ మేడారం వేడుకకు సిద్దమవుతోంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరుపొందిన మేడారం సమ్మక్క జాతరకు అనుబంధంగా మండలంలోని వట్టెవాగు ప్రాంతంలో కూడా గత కొన్ని సంవత్సరాలుగా చింతలగట్టు మినీ మేడారం జాతరను నిర్వహిస్తున్నారు. రెండేళ్లకొకసారి మేడారంలో జరిగనట్లుగానే ఇక్కడ కూడా ప్రధాన జాతర నిర్వహించడంతో పాటు ఏడాదికోమారు మినీ జాతర కూడా జరుపుతారు. ఇందులో భాగంగా వచ్చే నెల (ఫిబ్రవరి) 1 నుండి 4 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న మినీ జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు జాతర ప్రారంభ సూచకంగా బుధవారం ఆదివాసీ సాంప్రదాయ రీతిలో జాతర ప్రాంగణంలో 'మండ మెలుగుడు పండుగ' నిర్వహించారు. జాతర పూజారుల కమిటి, నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అతిథులను ఆహ్వానించుకొని ఈ వేడుక నిర్వహించారు. జాతర ప్రాంగణాన్ని మొత్తం శుభ్రం చేసి మామిడి తోరణాలు కట్టారు. వనదేవతలు కొలువుదీరే గద్దెల వద్ద కూడా మామిడి తోరణాలు, అడవి పూలతో అలంకరించారు. రహస్య పూజలు నిర్వహించి జాతర ప్రాంగణం చుట్టు పొలి చల్లి దుష్ట శక్తులను కట్టడి చేసారు. అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ అశోక్‌కుమార్ సమక్షంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర కమిటి అధ్యక్షుడు పెనుక నాగయ్య మాట్లాడుతూ వచ్చే నెల 1 నుండి నాలుగు రోజుల పాటు మినీ జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధాన జాతరకు చేపట్టినట్లుగా వనదేవతలను గద్దెలకు తరలించే కార్యక్రమం ఉండనప్పటికీ భక్తులు గద్దెలపై తల్లులకు మొక్కులు చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతర ప్రారంభం తొలిరోజు మరోమారు గుడి శుద్ధి చేసి గ్రామ ద్వార స్థంభాలు స్థాపించడం జరుగుతుందని, ఆ తెల్లవారి తల్లుల గద్దెలను పసుపు కుంకుమ, అడవిపూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, ఫిబ్రవరి 3న భక్తుల మొక్కుల చెల్లింపు, 4న జాతర ముగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు ఈ మినీ జాతరకు పెద్దెత్తున తరలివచ్చి జాతరను విజయవంతం చేయాలని నాగయ్య కోరారు.





# నియోజకవర్గంపై వరాలు కురిపించిన మంత్రి కేటీఆర్

## ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**



గత రెండు రోజులుగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హైద్రాబాద్ పర్యటనలో ఉండి నియోజక వర్గ అభివృద్ధి కొరకు పలు శాఖల అధికారులను కలవడంతో పాటు మంత్రి కేటీఆర్‌ను బుధవారం కలిశారు. ప్రధానంగా జిల్లాలో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణ విషయంలో భూములు కోల్పోతున్న గిరిజనులకు న్యాయం చేయాలని, వారికి అండగా ఉండాలని కోరారు. పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా కేసముద్రం మండలంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని, తెలంగాణ ఉద్యమ సమయం నుండి నిరంతరం రాత్రనక, పగలనక కష్టపడుతున్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరగా అందుకు దానికి మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని భవిష్యత్తులో జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులైనా సమకూరుస్తానని ఎళ్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు హామీ ఇస్తూ మంత్రి కేటీఆర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దుర్గేష్, శ్రీను, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవడం కర్తవ్యంగా భావించాలి



## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఓటు హక్కును వినియోగించుకోవడం అన్నది కనీస కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సొంత అవసరాలను సైతం పక్కన పెట్టి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే అక్షరాస్యత 70 శాతం దాటిందని, 66 శాతం ఓటుహక్కును వినియోగించుకొంటున్నారని, అందువల్లనే ప్రతి సంవత్సరం 3 శాతంగా ఓటురు నమోదు ఉండాలనే ఉద్ధేశ్యంతో 18 సం॥లు దాటిన ఓటర్లను గుర్తించి నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో కొమురయ్య, అధికారులు సూర్యనారాయణ, తహశీల్దార్ నాగభవాని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులైన ఓటరును ఘనంగా సన్మానించారు.

# పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు పెరిగాయి

## తపాలశాఖ ములుగు ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రామ్మూర్తి



**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** తపాలశాఖ లోని అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు పెరిగాయని, ములుగు సబ్ డివిజన్ తపాలశాఖ ఇన్స్‌పెక్టర్ సిహెచ్. రామ్మూర్తి అన్నారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పోదుపు పథకాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు సవరిస్తూ ఉంటందని, ఇందులో భాగంగా జనవరి 1 నుండి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెంచిందని, వాటికి సంబందించిన వివిధ స్కీముల వడ్డీ రేట్లను వివరించారు. సేవింగ్స్ అకౌంట్ 4 శాతం, రికర్రింగ్ డిపాజిట్ అకౌంట్ 5.8 శాతం, టైం డిపాజిట్ అకౌంట్ సంవత్సరానికి 6.6 శాతం, 2 సంవత్సరాలకు 6.8 శాతం, 3 సంవత్సరాలకు 6.9 శాతం, 5 సంవత్సరాలకు 7 శాతం, మంత్లీ ఇన్కమ్ స్కీం అకౌంట్ సంవత్సరానికి 7.1 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అకౌంట్ 7 శాతం, కిసాన్ వికాస్ 7.2 శాతం, సీనియర్ సిటిజెన్ అకౌంట్ కి 8 శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్‌కి 7.6 శాతం, పిపీఎఫ్ అకౌంట్‌కి 7.1 శాతం వడ్డీ లభిసుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# సహజ పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత

## జంతువులపై కరుణ చూపించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, జనవరి 25, ప్రభాతవార్త :** అడవులు, నదులు, వన్యప్రాణు లతో పాటు సహజ పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా. కళకోట విజయ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన జంతు సంరక్షణ పక్షోత్సవాల కరపత్రాను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, నదులు, వన్యప్రాణులను పరిరక్షించాలని ఆయన సూచించారు. జంతువులపై కరుణ, దయ, జాలి చూపించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. కరుణాకర్, డా. నర్సింహ, డా. నవత, డా. విజయలక్ష్మీ మరియు సిబ్బంది బి. ప్రసన్న, ఎం. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధంలాంటిది

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధంలాంటిదని, 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటరునమోదులో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. బుధవారం జాతీయ ఓటరు నమోదు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో ఓటరు ఆవశ్యకత, సదస్సుపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అంతకు ముందుగా జనగామ చౌరస్తా నుంచి ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఓటుహక్కును విలువ, ప్రాముఖ్యత గురించి ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అందుకు వారే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నమోదులో భాగస్వాములు కావాలన్నారు. యువ ఓటర్ల చేతుల్లో భవిషనయత్ నాయకులను నిర్ణయించే అధికారం ఉందని, నిజాయితీ నిస్వార్థంగా ఓటు హక్కను వినియోగించుకుంటే మంచి నాయకుడు సమాజానికి లభిస్తాడని అన్నారు. అఖండ భారతంలో అత్యంత గొప్పదైన మన రాజ్యాంగం ద్వారా ఓటుహక్కు కల్పించడం జరిగిందని, ఓటుహక్కు యొక్క ప్రాముఖ్యత ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు యువ ఓటర్లను వృద్ధ ఓటర్లను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు పి.శ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్, సాదిక్‌అలీ, వివిధ కళాశాల నుంచి వచ్చిన యువతీయువకులు, జిల్లా అధికారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



